31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY
Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**
ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.
ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్
Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 135 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, September,3, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026

### డిఫెన్స్ ఎక్స్‌పో ప్రారంభానికి రాజ్‌నాథ్‌ను ఆహ్వానించిన రేవంత్

**ఢిల్లీ,సెప్టెంబర్ 02:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసదస్సులో భాగంగానిర్వహించే రక్షణఎక్స్‌పో-2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డికోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రక్షణఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్,స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతోపాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో,పారిశ్రామిక ప్రదర్శన, భూరక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశం చేస్తే,వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎంపేర్కొన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026కు స్వాగతం పలికేందుకుతమ ప్రభుత్వం ఎదురుచూస్తోం దని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జా తీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహిం చేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు.

# క్లైమేట్ కాంపెన్సేషన్ ఇవ్వాలి..

## వరదలకు భారత్, చైనా, అమెరికాలను నిందిస్తున్న నేపాల్..



- నేపాల్ వరదలలో.. భారత్, చైనా, అమెరికాల పాత్ర: నేపాల్ మంత్రి
- భారత్,చైనా,అమెరికా నుంచి నష్టపరిహారం కోరిన నేపాల్ మంత్రి
- నేపాల్ ఆకస్మిక వరదల వల్ల ఇప్పటి వరకు 11 వందల మందికి పైగా మృతి
- పారిశ్రామిక దేశాలు విడుదల చేసే ఉద్గారాల వల్ల తాము మూల్యం చెల్లించుకుంటున్నాం: నేపాల్
- తమకు నష్టపరిహారం చెల్లించడం చట్టపరమైన బాధ్యత అని వ్యాఖ్య..

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,02:**


నేపాల్ వరదలతో అతలాకుతలమైంది. వేయికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయితే,ఇప్పుడు నేపాల్ దీనిపై రాజకీయాన్ని ప్రారంభించింది. ఘోర వరదలపై ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో పరిహారం కోరుతోంది. వరదలకుగ్రీన్ హౌజ్ ఉద్గారాలే కారణమని, ఇందులో భారత్,చైనా,అమెరికాల పాత్ర ఉందని, విపత్తు కారణంగా జరిగిన నష్టానికి క్లైమేట్ కాంపెన్సేషన్ ఇవ్వాలని నేపాల్ డిమాండ్ చేస్తోంది. ఆగస్టు 26న భోటేకోషి నదీ పరివాహక ప్రాంతంలో సంభవించిన భారీ వరదలతో రసువా, నువాకోట్,ధాదింగ్ జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. ఇళు రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. ఇందులో భారత్,చైనా, అమెరికాల పాత్ర ఉందని,విపత్తు కారణంగా జరిగిన నష్టానికి క్లైమేట్ కాంపెన్సేషన్ ఇవ్వాలని నేపాల్ డిమాండ్ చేస్తోంది. ఆగస్టు 26న భోటేకోషి నదీ పరివాహక ప్రాంతంలో సం భవించిన భారీ నేపాల్ ప్రభుత్వం ఈ విపత్తును 'హిమాలయన్ సునామీ'గా అభివర్ణించింది. ఈ వరదల్లో ఇప్పటివరకు 1,127మంది మరణించగా.. మరో 3,900 మంది ఆచూకీ గల్లంతయ్యారు. నేపాల్, చైనా సరిహద్దుల సమీపంలో కొండరాళ్లు విరిగి పడి వరదలకు కారణమైందని నిపుణులు భావిస్తున్నారు. ఈ విపత్తుపై నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోతున్న దేశాలకు, కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాలు పరిహారం చెల్లించాలని కోరారు. వరదల నష్టాన్ని కేవలం మానవతా సంక్షోభంగా చూడకుండా, వాతావరణ న్యాయం, పరిహారంకోణంలో చూడాలని నేపాల్ కోరుతోంది. ఇది దాతృత్వం కాదని, చట్టపరమైన, నైతిక బాధ్యత అని నేపాల్ తన వాదనని అంతర్జాతీయ స్థాయిలో వినిస్తోంది. ప్రస్తుతం ప్రపంచంలో గ్రీన్ హౌజ్ ఉద్గారాలు విడుదల చేస్తున్న దేశాల్లో చైనా,అమెరికా,భారత్ అగ్రస్థానాల్లో ఉన్నాయని నేపాల్ వాదిస్తోంది. వరదల నష్టాలపై తమ వాదనల్ని వినిపించేందుకు నేపాల్ ప్రధాని బాలెన్ షా ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశాల్లో పాల్గొనే అవకాశం ఉంది. వరదల వల్ల జరిగిన నష్టం, పునరావాసం, పునర్నిర్మాణం కోసంనేపాల్ ఐక్యరాజ్యసమితి మద్దతుతో పనిచేస్తున్న 'ఫండ్ ఫర్ రెస్పాండింగ్ టులాస్ అండ్ డ్యామేజ్'కు అధికారికంగా అభ్యర్థన పంపింది.



### పౌరసత్వంపై ట్రంప్
## కఠిన వైఖరి..
### పిల్లల పాస్‌పోర్ట్‌కు తల్లిదండ్రుల పౌరసత్వం..!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,02:**
అమెరికాలో జన్మహక్కు పౌరసత్వాన్ని పరిమితం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరోకీలక ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై అమెరికాలో జన్మించిన పిల్లలకు పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు.. తల్లిదండ్రులు తమ పౌరసత్వం లేదా ఇమ్మిగ్రేషన్ హోదాకు సంబంధించిన ఆధారాలను సమర్పించాల్సి రావొచ్చు.రాయిటర్స్ నివేదిక ప్రకారం..ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ ప్రతిపాదన రూపొందిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం అమెరికాలో పుట్టిన పిల్లలకు పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసే తల్లిదండ్రులు.. తమకు, చిన్నారికి మధ్య ఉన్న సంబంధాన్ని నిరూపించడంతో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డును సమర్పించాలి. దరఖాస్తు ఫారంలో తల్లిదండ్రుల పౌరసత్వ హోదాను కూడా వెల్లడించాలి. అయితే తమ ఇమ్మిగ్రేషన్ స్థితిని నిరూపించే పత్రాలను సాధారణంగా సమర్పించాల్సినఅవసరం లేదు. అయితే ట్రంప్‌ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా మార్గదర్శకాల ప్రకారం ఈ విధానంలో మార్పులు చేయాలని భావిస్తోంది.

## కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించను..: కోమటిరెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్,02:**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు.
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిమరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణా మాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
కొత్తగాపార్టీలోకివచ్చిన కొందరు కాంగ్రెస్‌నుకబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు.

## నాపై కాదు.. ముందు సీఎంపై..
# చర్యలు తీసుకోండి'



### ఖర్గేతో భేటీ అనంతరం కొండా సురేఖ..

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,02:**
ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేతలతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ వరుస భేటీలు హీటును పుట్టిస్తున్నాయి. ఈ నేపథ్యం లోనే ప్రస్తుతం హస్తిన పర్యటనలో ఉన్న మంత్రి కొండా సురేఖ మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకత్వ తీరుపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ప్రయత్నం జరిగితే ఊరుకునేది లేదని, అసలు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడుతున్న సీఎంపైనే ముందుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. తన కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యల వివాదంపై స్పందిస్తూ.. తన కూతురు మాట్లాడిన దానికి నన్ను ఎలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తనపై చర్యలు తీసుకోవాలని చూడటం ఏ రకమైన న్యాయమని కామెంట్ చేశారు. ఓవైపు మహిళలు స్వతంత్రంగా ఎదగాలని, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వయంగా చెబుతున్నారని గుర్తుచేశారు. తన కూతురిని కొన్ని పరిణామాలు రెచ్చగొట్టినందుకే ఆమె విమర్శలు చేయాల్సి వచ్చిందని, కుటుంబ సభ్యుడి అభిప్రాయాలకు మంత్రిని బాధ్యురాలిగా చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసహనం వ్యక్తం చేసిన సురేఖ, తాను బీసీ వర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలినైనందునే కావాలని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు.

## 1,000 రోజుల కాంగ్రెస్ పాలన
# సూపర్ హిట్..
### ఆర్థిక ఇబ్బందుల్లోనూ సుపరిపాలన: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,సెప్టెంబర్,02:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల భారీ అప్పుల ఊబిలోకి నెట్టినా, ఆర్థిక ఇబ్బందులను సమర్థవంతంగా అధిగమించి కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన సూపర్ హిట్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కేవలం మాటల గారడీతో, యాస, ప్రాసలతో ప్రజలను మభ్య పెట్టే అలవాటు తమకు లేదని విమర్శించిన ఆయన.. ఈ వెయ్యి రోజుల వ్యవధిలో ఏకంగా రూ.1.76 లక్షల కోట్లను ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో అందించామని వెల్లడించారు. రాజకీయ బేషజాలకు పోకుండా గత ప్రభుత్వం అరకొరగా అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను సైతం తాము చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సర్పంచ్‌లకు బకాయి పడ్డ సుమారు రూ.40వేల కోట్ల పెండింగ్ బిల్లులను సైతం తమ ప్రభుత్వమే బాధ్యతగా చెల్లిస్తోందని మంత్రి పొంగులేటి వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, నాటి పాలకుడు సన్న వడ్లు వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టగా, నేడు తమ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున అదనపు బోనస్ అందిస్తోందని గుర్తుచేశారు.




ఈ ప్రోత్సాహకాలతోనే తెలంగాణలో వరి ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగి పంజాబ్ రాష్ట్రాన్ని సైతం దాటిపోయిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.
రాష్ట్రాన్ని అప్పులతో తమకు అప్పజెప్పినా, ప్రతి రైతుకూ భద్రత, భరోసా కల్పిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తమప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేరుస్తోందని మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి ఉద్ఘాటించారు.

### రామమందిర ట్రస్టులో
# కీలక మార్పులు..!
### ముగ్గురు కొత్త సభ్యుల నియామకం..?
### ట్రస్ట్ సీఈవోగా.. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా!



**లక్నో,సెప్టెంబర్,02:**
అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో కీలకమార్పులు చోటుచేసుకున్నాయి. బుధవారం నిర్వహించిన సమావేశంలో ట్రస్టుకు ముగ్గురు కొత్త సభ్యులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా,ఆలయ నిర్వహణ కోసం తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారు. నూతనంగా నియమితులైన సభ్యుల్లో ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్ వాసి నిర్మలా యాదవ్ ఉన్నారు. వీరిలో మహేశ్ భగచంద్కా, దివంగత విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అగ్రనేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు కావడం గమనార్హం. ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేయడం, మరో సభ్యుడు విమలేంద్ర మోహన్ మిశ్రా కన్నుమూయడంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఆరంభంలోఆలయ విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు ట్రస్టు పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. ఇందులో భాగంగానే ఈతాజా నియామకాలు జరిగాయి. ఆలయ దైనందిన కార్యకలాపాలు,ఆర్థిక వ్యవహారాలను మరింత వృత్తిపరంగా నిర్వహించేందుకు తొలిసారిగా సీఈఓ పదవిని అందు బాటులోకి తెచ్చారు. ఈ పోస్టుకు సుమారు5,500కు పైగాదరఖాస్తులు రాగా,త్రిసభ్యఎంపిక కమిటీ ముగ్గురి పేర్లను ట్రస్టుకు సిఫార్సు చేసింది. వీరిలోఒకరిని సీఈఓగా ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం తుదిదశలో ఉంది. బహుశా సెప్టెంబరు 3వ తేదీన సీఈఓ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్య పాలనపై సూర్యాపేటలో బి ఆర్ ఎస్ భారీ నిరసన ర్యాలీ..

## 420 మీటర్ల ఫ్లెక్సీతో ప్రధాన వీధుల గుండా భారీ ప్రదర్శన.





సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి తరిమికొట్టే రోజులు ఆసన్నమయ్యాయని మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా అమలు చేయకపోవడంపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా 420 మీటర్ల ఫ్లెక్సీ పై 420 హామీలను ప్రదర్శిస్తు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. 2014కు ముందు తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు పెట్టినట్టు నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ వాళ్ళ కాళ్ల ముందు పెట్టాడన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తూ పదవులు, అవినీతి సొమ్మును పంచుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జోలికి వస్తే సహించేది లేదని ఆయన పట్ల నోరు పారేసుకుంటే జైలుకు పంపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు 33 నెలలు కావస్తుండగా 420 హామీలలో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలపై అదనపు భారాలు మోపుతూ ఇబ్బందుల పాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలన అందించి భారతదేశానికి ఆదర్శం చేసిందన్నారు. బి ఆర్ ఎస్ గెలిచిన ఓడిన ప్రజల మధ్య ఉంటుందని ప్రజల వెంట ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాల్ల అన్నపూర్ణ మాట్లాడుతూ మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పదేళ్ల పాటు రాష్ట్రానికి ఆదర్శంగా అభివృద్ధి చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఒక్క శిలాఫలకం కూడా వేయలేదన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి జాతీయ నాయకులను తీసుకువచ్చి 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతులకు రైతు భరోసా రుణమాఫీ, కరెంటు, ఎరువులు ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్కటి ఇవ్వలేదని రేవంత్ రెడ్డి పాలన చేదు నిజమని ప్రజలకు అర్థమైంది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మూడు గుంపులుగా అవాకులు చవాకులు పేలుతున్నారని ముందు వారు ఏ గుంపో తేల్చుకోవాలన్నారు. సద్దుల చెరువు పై మొక్కలకు నీళ్ళు పోయాలేని దద్దమ్మలు మీరని అన్నారు. పత్తి, వరి చేలకు నీళ్ళు లేక ఎండుతున్నాయని రైతులకు నీళ్లు లేక, కరెంటు లేక, యూరియా లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ వెంటనే అమలు చేయాలనే ప్రధాన లక్ష్యంతో వారం రోజుల ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరిగిందన్నారు. ఈ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై పోలీస్ అవగాహన సదస్సు

సూర్యాపేట జిల్లా // తిరుమలగిరి సెప్టెంబర్ 2 ( ప్రజా దర్బార్ ) సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో బుధవారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. నాగేశ్వరరావు, తిరుమలగిరి స్థానిక సబ్ – ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గుత్త వెంకట్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు సైబర్ క్రైమ్, పోలీస్ అక్క, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు.సదస్సులో సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా ఎక్కువవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు గురైతే, వెంటనే మొదటి గంట (గోల్డెన్ అవర్) లోపు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం 'పోలీస్ అక్క' విభాగం నిరంతరం అందుబాటులో ఉంటుందని, వేధింపులకు గురైతే ధైర్యంగా పోలీసులను ఆశ్రయించవచ్చని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు తప్పనిసరిగా




హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్ : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

సూర్యాపేట జిల్లా/నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; పేదల పెన్నిధి రైతు బాంధవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్ తో కలిసి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ. పేదల సంక్షేమ ధ్యేయంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలుతో పాటు రైతు బాంధవుడుగా నిలిచి రైతును రాజును చేసిన ఘనత డాక్టర్ వైఎస్ఆర్ కే దక్కుతుందని తెలిపారు.ఆయన ఆశయాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, తెల్లబల్లి ఉపసర్పంచ్ నలమాద వీరబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,



చిల్లంచర్ల సత్యనారాయణ, నాగారపు రాము,లావూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

సూర్యాపేట జిల్లా/కోదాడ సెప్టెంబర్02(ప్రజాదర్బార్): దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి లు ముఖ్య అతిథులుగా హాజరై నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వంగవీటి రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన అందించిన పాలన ప్రజా సంక్షేమానికి మార్గదర్శకమని, వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్, నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, తోట జ్యోతి శ్రీనివాస్, అంబటికర్ర శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య



,గంధం యాదగిరి నంబూరి సూర్యం , దండా వీరభద్రం, గార్లపాటి వీరారెడ్డి ,సుందరి వెంకటేశ్వర్లు, పత్తిపాక జనార్ధన్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ భాయ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్స్ తూణం కృష్ణ ,ఎస్కే షాబుద్దీన్ , గంధం బాలేంద్ర పాండు, కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్,మూడెం సైదుబాబు ,బాయ్ జాన్, ముస్తఫా ,మాతంగి శైలజ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎంజేఎఫ్ మూడవ రాష్ట్ర

# మహాసభలకు కరపత్రికల ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా // తిరుమలగిరి సెప్టెంబర్ 1 (ప్రజాదర్బార్ ) తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) మూడవ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తాలో కరపత్రికలను టీఎంజేఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు కళాశ్రీ ప్రవీణ్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. "జనం కోసమే జర్నలిజం" అనే లక్ష్యంతో ప్రజల గొంతుకు స్వేచ్ఛ, జర్నలిస్టుల కలానికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పనిచేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న టీఎంజేఎఫ్ మూడవ రాష్ట్ర మహాసభలను ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ కోఠిలోని బీసీసీఈ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ సందర్భంగా తిరుమలగిరి మండల టీఎంజేఎఫ్ కమిటీని ప్రకటించారు. తిరుమలగిరి మండల తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడిగా బాకీ శ్రీనివాస్ మాదిగ, కార్యదర్శిగా నిర్మాళ్ల బాలకిష్ణ ఎంపికైనట్లు తెలిపారు. టీఎంజేఎఫ్ ఉద్యమానికి సీనియర్ జర్నలిస్టు చొల్లేటి రాములు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు బాకీ శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి రంగంలో కుల వివక్ష వెంటాడుతూనే ఉందని, జర్నలిస్టు రంగం కూడా ఇందుకు మినహాయింపు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న, పెద్ద పత్రికల మధ్య తేడాలు చూపుతూ జర్నలిస్టులను వివక్షకు గురిచేస్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక భేదాలను రూపుమాపడంతో పాటు జర్నలిస్టులకు జరుగుతున్న అవమానాలు,



దాడులు, వివక్షలు, అణచివేతలను ఎండగట్టేందుకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం కృషి చేస్తోందని తెలిపారు. టీఎంజేఎఫ్ కేవలం ఒక కులానికి పరిమితమైన సంఘం కాదని, సమాజంలో జర్నలిస్టుల హక్కులు, గౌరవం, భద్రత కోసం పోరాడే వేదికగా పనిచేస్తోందని అన్నారు. నిత్యం సామాజిక చైతన్యం కోసం వివిధ సామాజిక అంశాలు, ఉద్యమాలకు తమ వంతు మద్దతు, సహకారం అందిస్తూ టీఎంజేఎఫ్ మూడవ రాష్ట్ర మహాసభలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. కేవలం మాదిగ జాతికి చెందిన జర్నలిస్టులే కాకుండా, ప్రతి జర్నలిస్టు సామాజిక బాధ్యతగా టీఎంజేఎఫ్ ఉద్యమానికి మద్దతుగా మహాసభలకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిలుకూరు మండలంలో రైతులకు శిక్షణ కార్యక్రమం..



సెప్టెంబర్ 02 (ప్రజా దర్బార్) : సూర్యాపేట జిల్లా/చిలుకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిడి నివేదిత మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా, వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులను వినియోగించాలని సూచించారు. తద్వారా భూమి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు సాగు పెట్టుబడులను అదుపులో ఉంచుకుని అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం బోనస్ ప్రకటించిన ఏడు రకాల వరి పంటలను సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని రైతులు ఆ రకాల వరిని సాగు చేసినప్పటికీ ప్రభుత్వ బోనస్ పొందలేరని తెలిపారు. కాబట్టి అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ బుడిగం లింగయ్య, ఏడీఏ ప్రశాంతి, కేవీకే శాస్త్రవేత్త కిరణ్, వ్యవసాయ అధికారి శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్, సల్మా, నజూా ముత్యం రాజు,రైతులు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృషి విద్యాలయంలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన మండల విద్యాధికారి ఫాతిమా బేగం

సూర్యాపేట జిల్లా/మేళ్లచెరువు: సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలోని కృషి విద్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాలికల కబడ్డీ, ఖో–ఖో వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఫాతిమా మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చుపద్మావతి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ పసుపులేటినాగమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి. ఖుషి విద్యాలయం ప్రిన్సిపల్ రమేష్ . సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

పోటీల నిర్వహణలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపేందర్, బసవయ్య, శ్యామ్, ఉదయ్ తదితరులు కీలక పాత్ర పోషించి క్రీడలను విజవంతం చేశారు.



# విద్యార్థుల పట్ల ముత్యంరెడ్డికి ఎనలేని ప్రేమ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ఏడో వర్ధంతి ఘనంగా




దుబ్బాక, సెప్టెంబరు 2:(ప్రజా దర్బార్ ) మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ఏడో వర్ధంతిని దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలంలోని ఆల్వాల--పెద్దచెప్పాల చౌరస్తా వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు.దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి,మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్ర రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి చెరుకు ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారుఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల చెరుకు ముత్యంరెడ్డికి ఎనలేని ప్రేమ, అభిమానం ఉండేదన్నారు. విద్యాభివృద్ధికి ఆయన ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. ముత్యంరెడ్డి హయాంలోనే పలు కళాశాలలు, విద్యాసంస్థల నిర్మాణానికి పునాదులు పడ్డాయని పేర్కొన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా కళాశాలలు, పాఠశాలల నిర్మాణంపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్ర రాజిరెడ్డి,ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం

# బాకీ హామీల కార్డుల పంపిణీ

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర ధ్వజం



సూర్యాపేట జిల్లా/కోదాడ సెప్టెంబర్02(ప్రజాదర్బార్): ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అన్ని రంగాల్లో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 2 నుండి 9 వరకు చేపట్టే నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కోదాడ పట్టణ బస్టాండ్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ స్థాయి ధర్నా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ అపరిష్కృత హామీలతో కూడిన బాకీ హామీల కార్డుల ను ప్రజలకు పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ నకిలీ గ్యారెంటీ కార్డులిచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. బీరువాల్లో దాచుకోమన్న ఆ కార్డులు నేడు చెదలు పడుతున్నాయే తప్ప హామీలు నెరవేరలేదన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల్లో 20 శాతం కమీషన్ల అవినీతి రాజ్యమేలుతోందని, రైతులకు మద్దతు కరువై వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. రాజధాని హైదరాబాద్‌లో భూకబ్జాలు, అవినీతి దందాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 9 వరకు గ్రామగ్రామాన బీఆర్ఎస్ ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## బీజేపీ పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి



(సూర్యాపేట జిల్లా// నేరేడుచర్ల// ప్రజా దర్బార్//) –ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే నిరసన తెలిపినందుకు ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం, పార్టీ కార్యాలయాలపై దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగదని బీజేపి నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు కొణతం.నాగిరెడ్డి అన్నారు. నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేసినందుకు, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని విమర్శించారు. అదే విందంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని అప్రజాస్వామికంగా అరస్ట్ చేయడాన్ని కండించారు. నల్గొండ లో కాంగ్రెస్ గుండాలు దాడి సమయంలో నాగం వర్షిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను దూషించడంతో పాటు, ఆయన తల్లిదండ్రులు, మేనమామపై దాడి చేసి, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. అదేవిధంగా బీజేపీ కార్యాలయంపైకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దౌర్జన్యంగా వ్యవహరించడం, గుడ్లు విసరడం వంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఒక పార్టీకి మరో పార్టీపై విమర్శలు చేసే, నిరసన తెలిపే హక్కు ఉంటుందని, అంతేగానీ ప్రత్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం కొత్త రాజకీయ సంస్కృతికి దారితీస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు పాలన అందించాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి అని, గుండాలను ప్రోత్సహించి ప్రత్యర్థు లపై దాడులు చేయించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు భయభ్రాంతులకు గురై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాడుతారని, బీజేపీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. మరొక్కసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఊరకునేది లేదని వారికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ కార్యకర్తలకు మధ్య జరిగిన ఘర్షణల్లో దౌర్జన్యానికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హలో రెడ్డి చలో ఇందిరాపార్క్ రెడ్ల నిరసన దీక్ష

## - 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు - రైతు బీమాను ఎప్పటి లాగానే కొనసాగించాలి - జిల్లా అధ్యక్షుడు దొంగల బాపురెడ్డి




దుబ్బాక. సెప్టెంబర్ 02 (ప్రజా దర్బార్): రెడ్డిల సంక్షేమం కోసం వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక వర్గాన్ని నియమించాలని రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దొంగల బాపురెడ్డి మండల రెడీ జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం రోజున ఈనెల 8 తేదీన ఇంద్ర పార్క్ వద్ద వివిధ రాష్ట్ర రెడ్డి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే హలో రెడ్డి చలో ఇందిరాపార్క్ రెడ్ల నిరసన దీక్ష కార్యక్రమం వాల్ పోస్టర్లు లను దుబ్బాక పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం బుద్వేల్ లో రెడ్డి హాస్టల్ కోసం 15 ఎకరాల భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వం ఆ భూమిని రద్దు చేసిందని అదే స్థానంలో భూమిని కేటాయించాలని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను అన్ని విభాగాల్లో అమలు చేయాలన్నారు. రైతు బీమాను ఎప్పటి లాగానే కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . రెడ్డిల సంక్షేమం కోసం జరిగే ఈ నిరసన దీక్షకు దుబ్బాక మండలంలోని అన్ని గ్రామాల రెడ్డిలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లారెడ్డి ఐక్యవేదిక యూత్ అధ్యక్షుడు కొండి రాజిరెడ్డి, దుబ్బాక రెడ్డి జేఏసీ నాయకులు గడీల జనార్ధన్ రెడ్డి, కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, సద్ది రాజిరెడ్డి, కిష్టమ్మ గారి సుధాకర్ రెడ్డి, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, ఎంగారి రాంరెడ్డి భూపతి రెడ్డి లచ్చమ్మ గారి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు.. 420 హామీలు.. అమలు ఎక్కడ?

## - కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నిరసన- వెయ్యి రోజులు గడిచినా హామీలు నెరవేర్చలేదంటూ బీఆర్ఎస్ ధర్నా.- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి: బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహిమొద్దీన్.





దౌల్తాబాద్ సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్) ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు వెయ్యి రోజులు గడుస్తున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు సయ్యద్ రహిమొద్దీన్ ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ రహిమొద్దీన్ మాట్లాడుతూ....ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాటలను విస్మరించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ప్రజల ముందు ఉంచి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం.. ఇంతకాలం గడిచినా హామీలన్నింటినీ ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీల అమలును ప్రశ్నిస్తూ జాబ్ కార్డులను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు సహా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ ప్రభుత్వం మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల్లోకి నీటిని విడుదల చేయడం లేదని సయ్యద్ రహిమొద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు నిర్మించి నీటితో నింపితే.. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెడుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం జరుగుతున్న అమలుకు పొంతన లేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని సయ్యద్ రహిమొద్దీన్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీస్తామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలకు పూర్తి సమాధానం చెప్పే వరకు ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏమిటో ప్రజలే తేలుస్తారని పేర్కొన్నారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, పలు గ్రామాల సర్పంచులు అల్లిశేఖర్ రెడ్డి, గజ్వేల్ దుర్గేష్, ప్రకాష్, లక్య, పిఏసిఎస్ డైరెక్టర్ చిక్కుడు సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్టివేన్, ముత్యంగారి స్వామి, చింటూ, లక్ష్మారెడ్డి, నాగరాజు, సిద్ధిక్, గొల్ల శేఖర్, స్వామి, నజీర్, రాజు, మోసిన్, చంద్రయ్య, బాబు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొని పలువురికి గాయాలు





కొండపాక (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 02: స్థానికులు మరియు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అమన్ గల్ కి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ బైక్ పైన వారి స్వంత పని నిమిత్తం గజ్వేల్ వచ్చి తిరుగుప్రయాణంలో కొమురవెల్లి మల్లన్న దర్శనం చేసుకొని వెళదామని కొమురవెల్లి కమాన్ వద్ద సిద్దిపేట నుండి వెహికల్స్ వస్తున్నాయి అని డివైడర్ మధ్యలో బైక్ ఆపారు. అదే సమయంలో హైదరాబాద్ నుండి సిద్దిపేట వస్తున్నా బ్రీజా కారు అదుపుతప్పి డివైడర్ వద్ద వున్న, బైక్ ను డి కొనటంతో బైక్ పైన వున్న శ్రీశైలం 30, చిన్నారి 27 కి ఎగిరి పడటంతో తీవ్ర గాయాలు కావటం జరిగింది. బైక్ ను డికొన్న కారు ముందుకు వెళ్లి సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న మరొక కారును బలంగా డికొనటం తో సుమారుగా 6 గురికి గాయాలు కావటం జరిగింది. మొదటగా ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక "108" సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన బాధితులను అంబులెన్సు లోకి తరలించి మరియు అ ఘటనలో గాయపడిన బాధితులు ఎక్కువగా ఉండటం తో మిగిలిన ఇంకొందరి బాధితులను తరలించటానికి కుకునూర్ పల్లి "108" కి కూడా సమాచారం ఇవ్వటంతో అంబులెన్సు సిబ్బంది రాజు మరియు వంశీ వచ్చి బాధితులను అంబులెన్సు లోకి తరలించి వారికి అవసరమైన ప్రాథమిక చికిత్స అందిస్తూ రెండు 108 వాహనాల్లో బాధితులను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి సిద్దిపేట వెళ్తున్న కారులోన భావన 30, నర్సింలు 50. ఒ బైక్ పైన వున్న వారు శ్రీశైలం, చిన్నారి, ఒ నేటివ్ : అమన్ గల్ సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న కారులో అజిమ్ 30, రూహన్ 32. ఒ సిద్దిపేట.లు ఈ ఘటనలో గాయపడడం జరిగింది.

# కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

## -420 హామీలతో 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన -కాంగ్రెస్ 1000 రోజుల పాలన శూన్యమంటూ బీఆర్ఎస్ నేతల విమర్శలు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్, సెప్టెంబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ హామీలపై వినూత్న నిరసన చేపట్టారు. గాంధీ పార్కు నుంచి బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి భువనగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి సుమారు 1000 రోజులు గడుస్తున్నా వాటిలో చాలా వరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వంటి హామీలను కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిందని, వాటి అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం చౌరస్తా వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ ఇళ్ల నిర్మాణం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టిందని, ప్రభుత్వం మారిన అనంతరం కొన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం తమదైన ముద్ర వేసుకుంటోందని విమర్శించారు. 'సొమ్ము బీఆర్ఎస్‌ది.. సోకు కాంగ్రెస్‌ది' అన్న రీతిలో అధికార పార్టీ వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయడం తప్ప కొత్తగా పెద్దగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, యువత, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి:అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: గ్రామాభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గుండాల మండలంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామారం ఎంపీపీఎస్, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఫారం పాండ్ పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వీబీ--జీ రామ్ జీ, జీపీడీపీ, ఎస్ఏఏపీ పనుల పురోగతిని సమీక్షించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం పాండ్ పనులను ప్రభుత్వ మార్గదర్శకాలు, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం



సూర్యాపేట జిల్లా/ మేళ్లచెరువు:సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెక్రటరీ గుమ్మిత వెంకటరెడ్డిపై అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నందున ఆయనపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే సీఈఓపదవి నుంచి తొలగించాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి కోపరేటివ్ జిల్లా బ్యాంక్ మేనేజర్ కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకునూరి వెంకటరెడ్డి. మహమ్మద్. పూర్ణచంద్రరావు. బాబు. సుంకర హనుమంతరావు. ముడెం మంగమ్మ. పద్మ బుస ఉపేందర్. పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



సూర్యాపేట జిల్లా/ నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్ గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. నడిగూడెం నర్సరీ నందు పెంచిన మొక్కలను బుధవారం గ్రామంలో ప్రజలకు అందించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్యత తీసుకొని హరిత గ్రామంగా పేరు వచ్చేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు నాగారపు సరస్వతి రాము, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ,గ్రామస్తులు పాతకోట్ల శ్రీనివాస్,గుండు వెంకన్న,గుండు శ్రీలేఖ, పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా// నేరేడుచర్ల// ప్రజా దర్బార్ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నేరేడుచర్లలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.తెలంగాణలో జనసేన పార్టీ తొలి కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి-- నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులు,అభిమానులకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ....పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.కొమ్మరాజు శ్రీను,అంజి,రాకేష్,శ్రీకాంత్,రవి, వెంకన్న, అర్జున్,సాయి చరణ్,నాగ చారి,మచ్చ పవన్ కళ్యాణ్, పాషా మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లబ్ధిదారులకు మార్కెటింగ్‌పై అవగాహన

భువనగిరి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు మార్కెటింగ్,బ్రాండింగ్‌పై యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి శాఖ హైదరాబాద్ సమన్వయంతో జరిగిన కార్యక్రమంలో మార్కెటింగ్,ఆర్థిక అక్షరాస్యత,ఈ-కామర్స్,ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్,కృత్రిమ మేధా వినియోగంపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ సి.ఎస్.ఎస్.రావు ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.రవీందర్, అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్‌కుమార్,ఎల్‌డీఎం వీరన్న, విశ్వకర్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## కో-ఆపరేటివ్ సొసైటీ సెక్రెటరీ పై అవినీతి ఆరోపణలు కో-ఆపరేటివ్ మేనేజర్ కు పాలక మండలి సభ్యుల వినతి

సూర్యాపేట జిల్లా/ మేళ్లచెరువు: సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్) మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. సెక్రెటరీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ పాలక మండలి సభ్యులు కో-ఆపరేటివ్ మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.సంఘంలో జరుగుతున్న లావాదేవీలలో, రుణాల మంజూరులో, ఎరువులు, విత్తనాల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని, సభ్యులకు తెలియకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని పాలక మండలి సభ్యులు ఆరోపించారు. సీఈఓ పై చర్యలు తీసుకొని విచారణ జరిపించాలని వినతి పత్రంలో కోరారు. సెక్రెటరీ ను వెంటనే తొలగించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని పాలక మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం చైర్మన్ కాకునూరి శంబిరెడ్డి. మహమ్మద్. పూర్ణచంద్రరావు. బాబు. సుంకర హనుమంతరావు. ముడెం మంగమ్మ. పద్మ బుస ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో గోపాలకృష్ణ సేవలుఅభినందనీయం. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్




సూర్యాపేట జిల్లా/ నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్ :నడిగూడెం మండలంలో రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో గోపాలకృష్ణ చేసిన సేవలు మరువలేనివని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పేర్కొన్నారు నడిగూడెం రెవెన్యూ ఇన్స్పెక్టర్గా నిధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గోపాలకృష్ణ వీడ్కోలు అభినందన సభ స్థానిక తహసిల్దార్ ఎల్ మంగా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్ పర్సన్ పాల్గొని మాట్లాడుతూ మండల వాసిగా తన ఉద్యోగరీత్యా ప్రజలకు ఎంతగానో సుపరిచితుడుగా ఉంటూ సేవలందించి అందరి మనన్ని పొందారని ఆయన సేవలను కొనియాడారు ఉద్యోగంలో విరమణ ఉంటుంది కానీ సేవలో విరమణ భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవలు చేయాలని ఆమె ఆకాంక్షించారు పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు విశ్రాంత ఉద్యోగులు గోపాలకృష్ణ సేవలను అభినందించారు వీడ్కోలు సమావేశంలో మునగల తాసిల్దార్ సరిత మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ నడిగూడెం కాగిత రామచంద్రపురం పీఏసీఎస్ చైర్మన్లు కొల్లు రామారావు సంధ్య లింగారెడ్డి కాంగ్రెస్ బారాస సిపిఎం పార్టీల బాధ్యులు బిక్షపతి నర్సిరెడ్డి సత్యనారాయణ కేశవపురం సర్పంచ్ గోసుల రాజేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలిమ గాంధీ కార్యదర్శి పల్లపు శ్రీను ఉపసర్పంచ్ ఎలుగురినాగరాజు విశ్రాంత తాసిల్దారులు జోసఫ్ బిక్షం రెవెన్యూ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు నాయకులు అభినందన సభలో పాల్గొని గోపాలకృష్ణ ఘనంగా సన్మానించారు

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నాగారం సిఐ నాగేశ్వరరావు

సూర్యాపేట జిల్లా/నాగారం, ప్రజాదర్బార్ (సెప్టెంబర్ 02) సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం సిఐ నాగేశ్వరరావు అన్నారు.నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్ఐ ఎస్ చిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం 'సైబర్ జాగరూకత' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, వివిధ ప్రజా రక్షణ అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికతను చదువుల కోసం సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్ వ్యామోహంలో పడి మోసపోకూడదని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం, వేధింపుల నివారణకు పోలీస్ శాఖ అందిస్తున్న 'పోలీస్ అక్క' సేవలను మహిళలు వినియోగించుకోవాలని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్ డ్రైవింగ్ చేయకూడదని వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రమాదాలు లేదా అత్యవసర




పరిస్థితుల్లో తక్షణ పోలీస్ సహాయం కోసం డైల్ 112 నంబర్‌ను ఎలా సంప్రదించాలో ప్రాక్టికల్‌గా వివరించారు.బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు, సంఘటనా స్థలంలోనే నేరుగా ఫిర్యాదు నమోదు చేసే 'ఆన్ సైట్ ఎఫ్ఐఆర్' విధానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలను తీర్చిన దేవుడు వైఎస్ఆర్

### నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ

నందిగామ సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ నేతలు. మండల కేంద్రంలో ఉన్న గాంధీ విగ్రహం ఆవరణలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు దేపల్లెకుమార్ గౌడ్ హాజరయ్యారు. సర్పంచ్ తెలుపుతూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, కష్టాలు తీర్చిన దేవుడు అని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో డాక్టర్ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేసుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కుందారం వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ చాకలి నర్సింలు, గ్రామ అధ్యక్షుడు



కేశమోని రామచందర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, వార్డు మెంబర్లు అగ్గిప్రసాద్, కిట్టు, లతా శివకుమార్ గౌడ్, అగ్గి మమతా సురేష్, శ్రీలత సురేష్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అభిరెడ్డి, ఎర్రగారి రమేష్, మెట్టు చారి, రహమత్ అలీ, కృష్ణ గౌడ్, తడకల జంగయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్2 జిల్లాలో పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సార్)పై ఆయన సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం నో-మ్యాపింగ్, వ్యత్యాసాలు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేసి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. విచారణకు వచ్చేవారు కుల, జనన ధ్రువీకరణ, పాస్‌పోర్టు, శాశ్వత నివాస పత్రం, మెట్రిక్యులేషన్, అటవీ హక్కుల పత్రం లేదా ప్రభుత్వ ఇళ్ల పట్టాలు లాంటి గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాని ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత తేదీల్లో విచారణకు హాజరు కాలేకపోయిన వారికి తదుపరి ఏడు రోజుల వ్యవధిలో విచారణకు హాజరయ్యే వెసులుబాటు కల్పించినట్లు



వెల్లడించారు. అలాగే, 2026 అక్టోబరు 1 నాటికి అర్హత సాధించేవారు, జాబితాలో పేర్లు లేనివారు లేదా తప్పుల సవరణ కోరే వారి కోసం సెప్టెంబరు 5,6,12, 13 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు.



## యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలి

**తాండూర్, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్):** యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, క్రీడలపై దృష్టి సారించాలని మాదారం ఎస్ఐ సౌజన్య సూచించారు. భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.మాదారం--3 ఇంక్లైన్‌లో బుధవారం పోలీసులు కార్డన్ తనిఖీలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలపై ఆసక్తి, అర్హత ఉన్న యువతకు మంచిర్యాలలో ఉచిత పోలీసు శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు యువతకు సరైన మార్గనిర్దేశం చేయడం కూడా పోలీసుల బాధ్యతలో భాగమని ఎస్ఐ పేర్కొన్నారు.

## బావిలో దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..!

హుస్నాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్): హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు గురువారం సుందరగిరి గ్రామ శివారులో ప్రమాదానికి గురైంది.నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు జరుగుతుండటంతో పాటు, బస్సులో సామర్థ్యానికి మించి దాదాపు 50 మంది ప్రయాణికులు ఉండటంతో ఒక్కసారిగా బస్సు ఎగిరిపడింది. ఈ క్రమంలో స్టీరింగ్ రాడ్ ఉన్నపళంగా ఊడిపోవడంతో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయి, రహదారి పక్కనే ఉన్న స్థానిక రైతు కావటి బక్కయ్యకు చెందిన వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సు వేగం తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారని స్థానికులు తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాకుండా కేవలం స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద శబ్దం విన్న వెంటనే గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రయాణికులను బస్సులో నుంచి బయటకు తీసి ఉపశమనం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (ఎల్ఏ) శాఖ
కలెక్టరేట్:: మహబూబ్‌నగర్
ఫారం-7
డిక్లరేషన్
(రూల్-25లోని సబ్ రూల్(1) మరియు యాక్ట్ 30 ఆఫ్ 2013లోని సెక్షన్ 19(1)ను చూడుము)

నెం. Rev/G1/LAG/0013/2026-G-Section తేది: 28-07-2026

మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం క్రింద 46 ఎంఎల్1 పంపిణీ కాలువ తవ్వకం అనే ప్రజా ప్రయోజనం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, మున్ననూరు గ్రామంలో మొత్తం ఎ. 4.26 1/2 గుం.ల భూమి అవసరమని తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ వారు భావిస్తున్నారు.
అందువల్ల, మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, మున్ననూరు గ్రామంలో పైన తెలిపిన ప్రాజెక్ట్ కొరకు సేకరించబడుతున్న, ప్రామాణిక కొలత ప్రకారం సుమారుగా ఎక్కువ లేదా తక్కువగా ఎ. 4.26 1/2 గుం.ల భూమికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని ప్రకటన చేయడమైనది.

గ్రామం: మున్ననూరు మండలం: మిడ్జిల్ జిల్లా: మహబూబ్‌నగర్

| క్ర స ం. | సర్వే నెం. | పాడి/ఐ.డి./తడి | భూమి రకము | సేకరణ క్రింద ప్రతిపాదిత ఏరియా (ఎ.లలో) ఎ.గుం.లు | ప్రయోజనం గల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు | నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 154 | మెట్ట | పట్టా | 0.24 | కుచ్చరకంటి మధు సూధన్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 2 | 149 | మెట్ట | పట్టా | 0.08 | కుచ్చరకంటి రామకృష్ణ రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | - | - | - | - | - | - |
| 3 | 150 | మెట్ట | పట్టా | 0.32 1/2 | కె.వెంకట్ రమణ రెడ్డి తండ్రి పర్వత్ రెడ్డి | - | - | - | - | వేప -2 | - |
| 4 | 147 | మెట్ట | పట్టా | 0.09 | బండారు సత్తమ్మ భర్త వెంకటయ్య | - | - | - | - | తుమ్మ -1 | - |
| 5 | 146 | మెట్ట | పట్టా | 0.10 | కుచ్చరకంటి పారి జాతమ్మ భర్త పర్వత్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 6 | 151 | మెట్ట | పట్టా | 0.14 1/2 | కుచ్చరకంటి జైపాల్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | - | - | - | - | - | - |
| 7 | 152 | మెట్ట | పట్టా | 0.10 | కుచ్చరకంటి యాది రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 8 | 152 | మెట్ట | పట్టా | 0.09 | కుచ్చరకంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 9 | 152 | మెట్ట | పట్టా | 0.09 | కుచ్చరకంటి బాల్‌చంద్ర రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 10 | 127 | మెట్ట | పట్టా | 0.24 | కుచ్చరకంటి జైపాల్ రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | - | - | - | - | - | - |
| 11 | 126 | మెట్ట | పట్టా | 0.30 1/2 | బి.శివ తండ్రి అంజయ్య | - | - | - | - | - | - |
| 12 | 126 | మెట్ట | పట్టా | 0.06 | అంద్ర రాఘవరెడ్డి తండ్రి రామ్ రెడ్డి | - | - | - | - | - | - |
| మొత్తం: | | | 4.26 1/2 | | | | | | | | |

యాక్ట్ నెం. 30 ఆఫ్ 2013 లోని సెక్షన్ 15 ప్రకారం ఆసక్తిగల వ్యక్తుల అభ్యంతరాలను విన్న తర్వాత మరియు తగిన విచారణ జరిపిన పిమ్మట ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా ఏ కుటుంబాలనూ పునరావాసం కల్పించాల్సిన అవసరం లేదు.
సదరు భూమి క్రింద లేదా ఆ భూమిలోని ఏదైనా నిర్దిష్ట భాగం కింద ఉన్న బొగ్గు, ఇనుప ఖనిజం, స్లేట్ లేదా ఇతర ఖనిజాల గనులు, అయితే, ఏ ప్రయోజనం కొరకు భూమిని సేకరిస్తున్నారో ఆ ప్రాజెక్ట్ యొక్క నిర్మాణ దశలో తవ్వాల్సిన, తొలగించాల్సిన లేదా ఉపయోగించాల్సిన గనులు మరియు ఖనిజాల భాగాలు లేదా అవసరం లేని భాగాలు మినహాయించబడతాయి.
భూమి యొక్క ప్రణాళికను మహబూబ్‌నగర్‌లోని ఇరిగేషన్ ప్రాజెక్ట్, యూనిట్ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్ ఆర్&ఆర్ కార్యాలయంలో ఏ పనిదినంలోనైనా పరిశీలించవచ్చును.

సం/-
ప్రత్యేక ఉప కలెక్టర్
ఎల్ఏ ఆర్&ఆర్ యూనిట్-2
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్
మహబూబ్‌నగర్

సం/-
అదనపు కలెక్టర్
(రెవెన్యూ)
మహబూబ్‌నగర్

సం/-
ఖుష్బు గుప్త ఐఏఎస్
జిల్లా కలెక్టర్
మహబూబ్‌నగర్

DIPR Ro.No.800/LA/PP/Advt/Pub/2026-27

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Thursday, September,3, 2026

# ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభాస

## -- సంబంధిత సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండానే ప్రమాణ స్వీకారం.. ప్రోటోకాల్ పాటించని వైనం-- హడావుడిగా కార్యక్రమం నిర్వహణపై విమర్శలు.. కమిటీ ఎన్నిక

జగదేవపూర్, (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 02: జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండపోచమ్మ అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా రసాభాస చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సంబంధిత గ్రామ సర్పంచ్‌కు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడంతో పాటు, ప్రోటోకాల్ పాటించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని హడావుడిగా నిర్వహించడం, అనంతరం కమిటీ ఎన్నిక ప్రక్రియ అర్ధాంతరంగా ముగియడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. హనుమంతరావు సెప్టెంబర్ 1న జారీ చేసిన జీఓ ఆర్టీ నంబర్ 546 ప్రకారం కొండపోచమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం జరిగినట్లు సమాచారం. ఈ మేరకు నియమితులైన డైరెక్టర్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు, సభ్యుల మధ్య సమన్వయం కొరవడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వెనుక రాజకీయ సమీకరణాలు, స్థానికంగా ఉన్న పార్టీ విభేదాలు ప్రభావం చూపాయా అనే చర్చ కూడా మొదలైంది. ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తిస్థాయిలో నిర్వహించకుండా తూతూమంత్రంగా ముగించారనే విమర్శలు కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. అనంతరం ట్రస్ట్ బోర్డు కమిటీ ఎన్నిక ప్రక్రియ చేపట్టినప్పటికీ అది అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీంతో అసలు కమిటీ ఎన్నిక ఎప్పుడు, ఏ విధంగా పూర్తవుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. కొండపోచమ్మ ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉండటంతో ట్రస్ట్ బోర్డు నిర్వహణ, ఆలయ అభివృద్ధి, భక్తులకు అందాల్సిన సౌకర్యాలు వంటి అంశాల్లో బోర్డు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఇలాంటి నేపథ్యంలో సభ్యుల ప్రమాణ స్వీకారం, కమిటీ ఎన్నిక వంటి కార్యక్రమాలను పూర్తి స్థాయి సమన్వయంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ట్రస్ట్ బోర్డు ఏర్పాటుతో ఆలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని భక్తులు ఆశిస్తున్న తరుణంలో తొలి కార్యక్రమంలోనే నెలకొన్న పరిణామాలు చర్చకు దారితీశాయి. రాజకీయ విభేదాలకు తావులేకుండా ఆలయ ప్రతిష్ఠను దృష్టిలో పెట్టుకుని బోర్డు సభ్యులు సమన్వయంతో పనిచేయాలని భక్తులు కోరుతున్నారు. అయితే కార్యక్రమానికి సంబంధించి సంబంధిత సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకపోవడం, స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం కల్పించకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనగా పలువురు పేర్కొంటున్నారు. ముందస్తు ఏర్పాట్లు, సభ్యుల మధ్య సమన్వయం కొరవడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వెనుక రాజకీయ సమీకరణాలు, స్థానికంగా ఉన్న పార్టీ విభేదాలు ప్రభావం చూపాయా అనే చర్చ కూడా మొదలైంది. ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తిస్థాయిలో నిర్వహించకుండా తూతూమంత్రంగా ముగించారనే విమర్శలు కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. సంబంధిత సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం వల్ల గ్రామస్థాయిలో అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. అనంతరం ట్రస్ట్ బోర్డు కమిటీ ఎన్నిక ప్రక్రియ చేపట్టినప్పటికీ అది అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో అసలు కమిటీ ఎన్నిక ఎప్పుడు, ఏ విధంగా పూర్తవుతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. కొండపోచమ్మ ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉండటంతో ట్రస్ట్ బోర్డు నిర్వహణ, ఆలయ అభివృద్ధి, భక్తులకు అందాల్సిన సౌకర్యాలు వంటి అంశాల్లో బోర్డు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

ఇలాంటి నేపథ్యంలో సభ్యుల ప్రమాణ స్వీకారం, కమిటీ ఎన్నిక వంటి



కార్యక్రమాలను ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌కు అనుగుణంగా పూర్తి స్థాయి సమన్వయంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ట్రస్ట్ బోర్డు ఏర్పాటుతో ఆలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని భక్తులు ఆశిస్తున్న తరుణంలో తొలి కార్యక్రమంలోనే నెలకొన్న పరిణామాలు చర్చకు దారితీశాయి. సంబంధిత ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి, ప్రోటోకాల్ పాటిస్తూ భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. రాజకీయ విభేదాలకు తావులేకుండా ఆలయ ప్రతిష్ఠను దృష్టిలో పెట్టుకుని బోర్డు సభ్యులు సమన్వయంతో పనిచేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చింతలు తీర్చే చింతగుట్ట 'హనుమాన్' ఆలయం





నంగునూరు, సెప్టెంబర్02 (ప్రజాదర్బార్) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి చింత గుట్ట గరుడాంజనేయ స్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న అహోరాత్ర సర్వసూక్త, గరుడ, మహా మన్యుసూక్త యాగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే యాగ మహోత్సవాలు 7వ తేదీన మహా పూర్ణాహుతితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానుండటంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం హనుమాన్ దీక్షలు, గోపూజ, గిరి ప్రదక్షిణ, యాగశాల పూజ, దేవతా ఉపాసన తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో దేవతా సూక్తాలతో అగ్నిహోత్రం, నిత్యపూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించనున్నారు. వేద పండితులు జంధ్యాల రాజేశ్వరశాస్త్రి పర్యవేక్షణలో వైదికులు అహోరాత్ర యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తలు బెజగామ నర్మద, రవీంద్ర ప్రసాద్ తెలిపారు. వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ యాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని వారు కోరారు. తిమ్మాయిపల్లి, బందారం, కోనాయిపల్లి గ్రామాల శివారులోని చింతగుట్టకు పురాతన ప్రాశస్త్యం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని అంజనాద్రిగా పిలుస్తున్నారు. చింత గుట్టపై పూర్వకాలంలో మునులు తపస్సు చేసినట్లు స్థానికంగా విశ్వాసాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే రాతి శిలపై గరుడుడు, హనుమంతుడి రూపాలు ఉండటం ఈ క్షేత్రం ప్రత్యేకతగా చెబుతున్నారు. బండ దొరికేలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహం ఉన్నట్లు తెలిపారు. పూర్వకాలంలో ఇక్కడ నిత్య పూజలు జరిగేవని ఆగమ శాస్త్ర నిపుణులు జంధ్యాల రాజేశ్వర శాస్త్రి వివరించారు. గుట్టపై 18 అడుగుల నాగమ్మ విగ్రహ అవశేషాలు, బండపై పాద ముద్రలు కూడా ఇప్పటికీ దర్శనం ఇస్తాయని తెలిపారు. అతి పురాతనమైన ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని తెలుసుకున్న హైదరాబాద్‌లో స్థిరపడిన బెజ్జగామ నర్మద, రవీంద్రప్రసాద్ దంపతులు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేదమూర్తి జంధ్యాల రాజేశ్వరశాస్త్రి సూచనల మేరకు హనుమాన్ ఆలయాన్ని నిర్మించి, ఆలయ గోపురంపై 74 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. దాని కింద పది అడుగుల గరుత్మంతుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు పోచమ్మ, మైసమ్మ, సీత, రామ, లక్ష్మణుల విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. 74 అడుగుల హనుమాన్ విగ్రహం ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆలయ ప్రాంగణంలో వందల సంవత్సరాల క్రితం సహజసిద్ధంగా వెలసిన పొన్నం చెట్టు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా ఆలయ ప్రాంగణంలో ఈ వృక్షం వెలసిన విషయాన్ని భక్తులు దైవిక సంకేతంగా భావిస్తున్నారు. సనాతన సంప్రదాయంలో పవిత్ర వృక్షాలను దైవ స్వరూపంగా భావించి పూజించే ఆచారం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పొన్నం చెట్టును కూడా భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ చెట్టుకు తమ మనసులోని కోరికలను పసుపు వస్త్రంలో ముడుపు కట్టి మొక్కుకుంటే ఆంజనేయస్వామి అనుగ్రహంతో కోరికలు నెరవేరుతాయని భక్తుల్లో విశ్వాసం ఉంది. ఆలయానికి వచ్చే భక్తులు పొన్నం చెట్టు వద్ద ప్రత్యేకంగా మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. చింత గుట్ట గరుడాంజనేయ స్వామి ఆలయంలో జరగనున్న అహోరాత్ర యాగంతో ఐదు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. యాగశాల పూజలు, అగ్నిహోత్రాలు, ప్రత్యేక అర్చనలు, గోపూజ, గిరి ప్రదక్షిణ తదితర కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొననున్నది. ఈ నెల 7వ తేదీన నిర్వహించే మహా పూర్ణాహుతితో యాగ మహోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి.

# సమస్య ఉన్న చోటే పరిష్కారానికి కృషి

## ప్రజలు గ్రామపంచాయతీ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు : జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్



కౌడిపల్లి.. సెప్టెంబర్..02: (ప్రజాదర్బార్) గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, సమస్య ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,స్థానిక సర్పంచ్ కృష్ణగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ శివారులోని బట్టమ్మ ఆలయం అటవీ ప్రాంతంలో జరుగుతున్న వీబీజీ రాంజీ ఉపాధి హామీ పనుల వద్ద సర్పంచ్ కృష్ణగౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతు న్న ఉపాధి హామీ పనులపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉపాధి హామీ పనుల్లో కొన్ని అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనని, ఇకపై అలాంటి ఘటనలకు తావులేకుండా పనులు చేపడతామని తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను సమస్య ఉన్న చోటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఇకపై చేపట్టే పనులను పకడ్బందీగా నిర్వహించాలని టీఏకు సూచించారు. టీఏ జ్యోతి మాట్లాడుతూ వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ ఆధారిత ఇంకుడు గుంతలు, మేకల షెడ్లు, గేదెల షెడ్లు, పంట పొలాల్లో అంతర్గత రహదారులు తదితర పనులను చేపట్టే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ పేర్లను నమోదు చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగేష్, వార్డు సభ్యులు మక్బుల్, దేవేందర్, రమేష్ నాయక్, లక్ష్మీ, శరత్, కరోబార్ ఎల్లం, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి!

పరకాల ప్రజాదర్బార్ సెప్టెంబర్ 02:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ పరకాలలో సమరభేరి మోగించింది.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నాయకుడు చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.బాకీ హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన,ధర్నా,భారీ ర్యాలీ నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి చల్లా ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రతిబింబించేలా రూపొందించిన 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ సెంటర్ నుంచి పరకాల బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాకీగా మిగిలిన హామీలను ప్రజలకు వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు.ర్యాలీ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.దీంతో పరకాల ప్రధాన రహదారులు బీఆర్ఎస్ శ్రేణులతో సందడిగా మారాయి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.రైతులు, విద్యార్థులు,వృద్ధులు, వికలాంగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.“వాపును చూసి బలుపు అనుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గరపడ్డాయి” అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉందని, రానున్న రోజుల్లో అది మరింత బహిర్గతమవుతుందని అన్నారు.పరకాల అభివృద్ధిపై అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని చల్లా ధర్మారెడ్డి సవాల్ చేశారు. “పరకాల అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం.. మీరు రండి.. పరకాల నడిబొడ్డున బహిరంగ చర్చకు సిద్ధమా?” అంటూ అధికార పార్టీ నాయకులకు సవాల్ విసిరారు.

# హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ విఫలం

## - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ సెప్టెంబర్ 2 ( ప్రజాదర్బార్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేతృత్వంలో నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, పేద ప్రజలు ప్రభుత్వ నిర్ణయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి తో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి, సెప్టెంబర్2 ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ (టీబీ) రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘టీబీ ముక్త్ భారత్ అభియాన్’ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ‘ప్రతి ఒక్కరిపై దృష్టి.. టీబీ రహిత తెలంగాణకై కృషి’ నినాదంతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మానసిక, పోషకాహార భరోసా కల్పించడంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు ముందుకు రావాలని కోరారు. లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దనీ, కేవలం దగ్గు మాత్రమే కాకుండా తెమడలో రక్తం పడటం, తరచూ జ్వరం, ఛాతీ నొప్పి, నీరసం, బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం, శరీరంలో వాపులు/గుల్లలు రావడం టీబీ లక్షణాలేనని స్పష్టం చేశారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆశా కార్యకర్తలను సంప్రదించి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వివరాలు, సలహాల కోసం ‘ని-క్షయ్’ టోల్‌ఫ్రీ నంబరు 1800-11-6666 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో డా.సాధన, జిల్లా క్షయ నియంత్రణ అధికారి సుమలత, డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, జడ్పీ సీఈవో రవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఇతర అధికారులు, సిబ్బంది, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

సూర్యాపేట జిల్లా/ మేళ్లచెరువు: సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించి, ఆయన విగ్రహానికిపూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన అసమాన కృషిని, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఆయన దివ్య నాయకత్వాన్ని నేతలు ఈ సందర్భంగా స్మరించుకు న్నారు. వారు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా, రైతు బాంధవుడిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే
విశాఖపట్నం
Follow us on @SCoRailway
మా వెబ్‌సైట్ www.scor.indianrailways.gov.in లో దర్శించండి

ఇ-టెండరు నోటీసు నం. 19-2026 తేది: 28/08/2026

PUBSCoR-234

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు ఈ దిగువ పనుల కోసం ఇ-టెండర్లను కోరుచున్నారు.

క్ర.సం: 1, టెండర్ నం.: Engg-GTL-వెస్ట్-2142, పని వివరణ: DMM-PAK సెక్షన్: DEN/వెస్ట్ అధికార పరిధిలోని SSE/MPL సెక్షన్‌లో సెస్ మేకింగ్ అప్ కోసం ప్రతిపాదిత సెస్ మరమ్మత్తు/విస్తరణ పని. ప్రకటిత విలువ రూ.: 1,47,64,680.00 పైసలు, బయానా రూ.: 2,95,300.00 పైసలు

క్ర.సం: 2, టెండర్ నం.: Engg-GTL-వెస్ట్-2143, పని వివరణ: DMM-PAK & PAK & TPTY సెక్షన్: DEN/వెస్ట్/GTL అధికార పరిధిలోని SSE/P.Way/KRY/MPL & TPTY సెక్షన్‌లోని సైడ్ డ్రెయిన్‌లకు ప్రతిపాదిత మరమ్మతులు. ప్రకటిత విలువ రూ.: 2,96,53,792.00 పైసలు, బయానా రూ.: 5,93,100.00 పైసలు

క్ర.సం: 3, టెండర్ నం.: Engg-GTL-బ్రిడ్జెస్-2144, పని వివరణ: 2026-27 సంవత్సరానికి గాను DEN/బ్రిడ్జెస్/GTL అధికార పరిధిలో వార్షిక జోనల్ కాంట్రాక్ట్ (బ్రిడ్జి పనులు), ప్రకటిత విలువ రూ.: 34,70,000.00 పైసలు, బయానా రూ.: 69,400.00 పైసలు

క్ర.సం: 4, టెండర్ నం.: Engg-GTL-సౌత్-2145, పని వివరణ: గుంతకల్ డివిజన్: Sr.DEN/సౌత్ అధికార పరిధి: GDR-RU సెక్షన్ (UP/DN/SL): ADEN/RU సబ్-డివిజన్‌లోని SSE/P.వే/VKI & RU సెక్షన్‌లో భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మినహా, ప్రతిపాదిత సకలవిధ ట్రాక్ సంబంధిత పనులు, అనగా P.వే సాధారణ పునరుద్ధరణ సామగ్రి రవాణా, ఫార్మేషన్ మరియు వాలులపై చెట్లను నరకడం, ప్రీ మరియు పోస్ట్ ట్యాంపింగ్ పనులు మరియు ఇతర చిన్న పనులు, ప్రకటిత విలువ రూ.: 86,18,541.84 పైసలు, బయానా రూ.: 1,72,400.00 పైసలు

క్ర.సం: 5, టెండర్ నం.: Engg-GTL-సౌత్-2146, పని వివరణ: గుంతకల్ డివిజన్ Sr.DEN/South అధికార పరిధి: RU-GY సెక్షన్ (UP/DN/SL): ADEN/RJP సబ్-డివిజన్‌లోని SSE/P.వే/KOU & NRE సెక్షన్‌లో భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మినహా, ప్రతిపాదిత సకలవిధ ట్రాక్ సంబంధిత పనులు, అనగా P.వే సాధారణ పునరుద్ధరణ సామగ్రి రవాణా, ఫార్మేషన్ మరియు వాలులపై చెట్లను నరికివేయడం, ప్రీ మరియు పోస్ట్ ట్యాంపింగ్ పనులు మరియు ఇతర చిన్న పనులు., ప్రకటిత విలువ రూ.: 87,24,147.92 పైసలు, బయానా రూ.: 1,74,500.00 పైసలు

క్ర.సం: 6, టెండర్ నం.: Engg-GTL-సౌత్-2147, పని వివరణ: గుంతకల్ డివిజన్: Sr.DEN/South అధికార పరిధి RU-GY సెక్షన్ (UP/DN/SL): ADEN/HX సబ్-డివిజన్‌లోని SSE/P.వే/HX, YA & GMDG సెక్షన్‌లో భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు మినహా, ప్రతిపాదిత సకలవిధ ట్రాక్ సంబంధిత పనులు, అనగా P.వే సాధారణ పునరుద్ధరణ సామగ్రి రవాణా, ఫార్మేషన్ మరియు వాలులపై చెట్లను నరికివేయడం, ప్రీ మరియు పోస్ట్ ట్యాంపింగ్ పనులు మరియు ఇతర చిన్న పనులు., ప్రకటిత విలువ రూ.: 1,28,23,825.70 పైసలు, బయానా రూ.: 2,56,500.00 పైసలు

క్ర.సం: 7, టెండర్ నం.: Engg-GTL-వెస్ట్ -2148, పని వివరణ: CRS/TPTY SDHలోని మెడికల్ స్టోర్స్, మెడికల్ ఎగ్జామినేషన్ రూమ్ మరియు ఆపరేషన్ థియేటర్‌కు మరమ్మతులు., ప్రకటిత విలువ రూ.: 45,45,738.00 పైసలు, బయానా రూ.: 90,900.00 పైసలు

ముగింపు తేదీ & సమయం: 22.09.2026న 15:00 గంటలకు

బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కోసం https://www.iresp.gov.inకు లాగిన్ అవ్వండి. ఏవైనా సవరణలు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/గుంతకల్

ఇ-టెండరు నం. ELS/BZA-eTN-05-2026-27, తేది: 27/08/2026

PUBSCoR-237

భారత రాష్ట్రపతి తరఫున, దిగువ సంతకం దారు 18.09.2026 తేదీన 15:00 గంటల వరకు దిగువ పని కొరకు ఇ-టెండర్‌ను కోరుచున్నారు.

క్ర.సం. 1, టెండర్ నం.: B/E.221/TRS/RC/583, ఇ-టెండర్ నం.ELS-BZA-eTN-05-2026-27 తేది: 27.08.2026: పని వివరాలు: పని పేరు: విజయవాడలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్‌లో రెండు (02) సంవత్సరాల కాలానికి ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ల పైకప్పుపై అమర్చిన క్యాబ్ AC యూనిట్లకు మరమ్మత్తు మరియు నిర్వహణ. పూర్తిచేయు కాలపరిమితి: 24 నెలలు, టెండర్ విలువ (రూ.): 98,62,426.29, బయానా (రూ.): 1,97,300.00, టెండర్ ఫారం ధర (రూ.): 0.00, టెండర్ ముగింపు తేదీ మరియు సమయం: 18.09.2026 15:00గంటలు

1) పని పూర్తి పేరు, పైన పేర్కొన్న పని యొక్క ఇదే తరహా అర్హతా ప్రమాణాలు మొదలైన టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.

2) టెండర్ల గడువు ముగిసే తేదీకి ముందే, ఏవైనా టెండర్లకు సంబంధించిన మార్పులు/సవరణలను గమనించడానికి, టెండర్లు వేయబోయే వారు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

3) విజయవాడలోని ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డుల్లో కూడా ప్రదర్శించిన టెండర్ నోటీసును చూడవచ్చును.

4) ఎటువంటి కారణం చెప్పకుండా టెండరును రద్దు చేసేహక్కు రైల్వేకు ఉంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRS/ELS/విజయవాడ

ఇ-టెండరు నం. ELS/BZA-eTN-06-2026-27, తేది: 31/08/2026

PUBSCoR-238

భారత రాష్ట్రపతి తరఫున, దిగువసంతకం దారు 03.09.2026 తేదీన 15:00 గంటల వరకు దిగువపని కొరకు ఇ-టెండర్‌ను కోరుచున్నారు.

క్ర.సం. 1, టెండర్ నం.: B/E.221/TRS/RC/584, ఇ-టెండర్ No.ELS-BZA-eTN-06-2026-27 తేది: 31.08.2026: పని వివరాలు: పని పేరు: ఎలక్ట్రిక్ లోకోమోటివ్ IOH మరియు TOH కోసం విడిభాగాలను ఉత్పత్తి చేయడానికి 1000LPM ELGI తయారీ కంప్రెసర్‌ల మరమ్మత్తు/పునరుద్ధరణ/ఓవర్‌హాలింగ్, పూర్తిచేయు కాలపరిమితి: 24 నెలలు, టెండర్ విలువ (రూ.): 2,11,65,398.62, బయానా(రూ.): 4,23,300.00, టెండర్ ఫారం ధర (రూ.): 0.00, టెండర్ ముగింపు తేదీ మరియు సమయం: 22.09.2026 15:00 గంటలు

1) పని పూర్తి పేరు, పైన పేర్కొన్నపని యొక్క ఇదే తరహా అర్హతా ప్రమాణాలు మొదలైన టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.

2) టెండర్ల గడువు ముగిసే తేదీకి ముందే, ఏవైనా టెండర్లకు సంబంధించిన మార్పులు/సవరణలను గమనించడానికి, టెండర్లు వేయబోయే వారు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

3) విజయవాడలోని ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డుల్లో కూడా ప్రదర్శించిన టెండర్ నోటీసును చూడవచ్చును.

4) ఎటువంటి కారణం చెప్పకుండా టెండరును రద్దు చేసేహక్కు రైల్వేకు ఉంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRS/ELS/విజయవాడ

SCoR-A270

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాలకోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.inను దర్శించండి.

# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు....
# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు డా:మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ జిల్లాప్రతినిధి,సెప్టెంబర్ 2:(ప్రజా దర్బార్ ) ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ, సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు. మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. లబ్ధిదారులకు కార్డులు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ కార్డులు కీలకంగా మారనున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోందని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. సీఎంఆర్ పేదలకు వరమన్నారు. నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నీరుడి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు మల్లప్ప, గోవింద్ నాయక్, నాని, భూమయ్య, సంతోష్ రెడ్డి, సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు శ్రీధర్, వెంకయ్య, శ్రీనివాస్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి.. సెప్టెంబర్..02:(ప్రజాదర్బార్ ) కౌడిపల్లిలో నిర్వహించనున్న రైతుల నిరసన కార్యక్రమానికి సంబంధించి సభా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరిశీలించి, కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై నాయకులతో సమీక్షించారు. సభకు పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సమస్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్, మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి రైతులను ప్రజలను తరలించే బాధ్యత సర్పంచులు ముఖ్య నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు భారీ జన సమీకరణతో నిరసన కార్యక్రమం హోరెత్తి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, శ్రీనివాస్, ఎల్లం రవి యాదవ్ కోలా శ్రీనివాస్ నాయక్, కుత్బుద్దిన్ శేఖర్ మండల ముఖ్య నాయకులు, పోలా నవీన్ కుమార్ మంగళపర్తి సందీప్ కుమార్ సార ప్రతాప్ గౌడ్ రవి సాగర్ ఉప సర్పంచ్ గోపాల్ మాజీ ఉపసర్పంచ్ మాణిక్య రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి





మునుగోడు సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్)పజల గుండె చప్పుడు... పేదల కన్నీళ్లు తుడిచిన ప్రజల నాయకుడు, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ మీ అడుగుజాడలు, పేదవాడి కడుపు నింపిన మీ సంక్షేమ బాట, మీ ఆశయాలే మా ఊపిరి, మీ ప్రజాపాలనే మా సంకల్పం అని వారు అన్నారు.ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పరితపించిన మహానేత, ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల మరియు పేద ప్రజల ఆరాధ్య దైవం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రజలే దేవుళ్లు... సమాజ సేవే పరమావధి అనే గొప్ప ఆశయంతో సాగిన ఆయన ప్రజాసేవ, సంక్షేమ పాలన, పేదల పట్ల ఉన్న అపారమైన మమకారం ఎల్లప్పుడూ చిరస్మరణీయమే అని అన్నారు. ఆయన ఆశయాలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదగోని రాజేష్ గౌడ్, అనంత లింగస్వామి, పందుల భాస్కర్, పొలగోని ప్రకాష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ వర్ధంతి
# నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్2 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఱజజ) కార్యాలయంలో నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సోయం బాపు రావు, బోథ్ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ లతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్లు దామోదర్ రెడ్డి, అడ్డి భోజ రెడ్డి, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ శాంతన్ రావు, బోథ్ అధికార ప్రతినిధి పసుపుల చంటి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఖిజర్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్,మోసిన్ ,క్వామరుద్దీన్,అలీం, కుదురుపాక సురేష్,గౌతమ్ ,సుబ్బు,అలాగే డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు నివాళులర్పించారు.

# విజ్ఞానంతోనే సైబర్ మోసాలకు చెక్
# వినాయకుడి బోధనలతో సైబర్ భద్రతపై అవగాహన






పోస్టర్‌ను ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 :(ప్రజాదర్బార్ ) సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్‌ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు' అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌లో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్నంగా వివరించారు. వినాయకుడి పెద్ద చెవులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని, చిన్న కళ్లతో నిశితంగా గమనించాలని, పెద్ద తలతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా పోస్టర్‌లో అవగాహన కల్పించారు. అత్యాశ, భయం, తొందరపాటు వంటి భావోద్వేగాలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం చేయవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఖాతాల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకుని టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే డబ్బును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ భూములను అమ్ముకుంది
# కాంగ్రెస్,బీఆర్ఎస్ నాణ్యానికి బొమ్మ,బొరుసు లాంటివి

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధరణితో కంప్యూటర్ వ్యవస్థ వచ్చింది - మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ - వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ కబ్జా చేసింది - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**




నర్సాపూర్, సెప్టెంబర్ 2 ( ప్రజాదర్బార్ ) : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన 22ఏ లో చేర్చిన పేదల భూములకు నిరసనగా నర్సాపూర్ పట్టణంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. నర్సాపూర్ చుట్టుపక్కల గ్రామాలైన చిప్పల్ తుర్తి, నవాబ్ పేట్, సికింద్లాపూర్ గ్రామాలలోని ప్రభుత్వ, పేద రైతుల, సీలింగ్ భూములను అప్పటి జిల్లా ఇన్చార్జి మంత్రి హరీష్ రావు, మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కలిసి అమ్ముకున్నారని స్వయంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్ లో చెప్పాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు అవుతున్న ఆ భూములను పేద రైతులకు ఎందుకు పంచలేదని, ఎందుకు రికవరీ చేయలేదని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్ లో తప్పైందని ఒప్పుకున్నాడని, కావున ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగిలేటికి శిక్ష వేయాలని అన్నారు. వెయ్యి రోజులు అవుతున్న ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ నాణ్యానికి బొమ్మ, బొరుసు లాంటివన్ని విమర్శించారు. సొంత మండలం శివంపేట లోని సీలింగ్ భూములు ఏమయ్యాయో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కొల్చారం మండలంలో 230 ఎకరాల పేదల భూమిని 22 ఏ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. ఈనెల 7వ తేదీన అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ఆలోపు 22 ఏ జాబితాల నుండి పేదల భూములను తీసివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ధర్నాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. ధరణితో పేదల భూములు గల్లంతు అయ్యాయి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితో తాసిల్దార్, ఆర్డీఓ అధికారాలు పోయి కంప్యూటర్ వ్యవస్థ వచ్చిందని, అన్ని కాలములు పోయి ఒకటే కాలం వచ్చిందని దీంతో సాదా బైనమాలు సైతం రైతు పేరు కాకుండా పాత దొర పేరు మీదనే భూములు వచ్చాయని అన్నారు. రేవంత్ సర్కార్ లో బస్తీలలోని పేదల భూములను 22ఏ కింద చేర్చారని మండిపడ్డారు. ప్రభుత్వాలు ఇండ్లు కట్టించాలి కానీ రేవంత్ రెడ్డి కూలుస్తున్నారని విమర్శించారు. తక్షణమే 22ఏ జాబితాను విచారణ చేయాలని అందులో నుండి పేదల భూములను తీసివేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేయలేదా.? అని ప్రశ్నించారు . 1000 ఎకరాల ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసిందని అన్నారు. ప్రభుత్వం 1000 రోజుల సంబరాలు జరుపుకుంటుందని వారికి విద్యార్థుల, రైతుల బాధలు కనపడడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనని వెయ్యి ఎకరాలు ఏమయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంచార్జ్ నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, బీజెపి నాయకులు సురేష్, అంజి గౌడ్, రమేష్ గౌడ్, నీలి నాగేష్, పట్టణ కన్వీనర్ ప్రేమ్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడు అరెస్ట్
# ఇన్‌స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్ పేరుతో మోసాలు




ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్ 2 ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్,యాక్సెసరీస్ విక్రయాల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడిని జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో సుమారు140 మంది బాధితులను మోసం చేసి రూ.5.30 కోట్లకు పైగా మోసానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,00,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బాధితుడు సమీర్ సయ్యద్, వడ్డూర్ గ్రామం, నేరడిగొండ మండలం, ప్రస్తుతం బర్కత్‌పుర కాలనీ, ఇచ్చోడ మండలంలో ఉంటున్నాడు. బాధితుడు గత రెండు నెలలుగా శివాజీ చౌక్‌లోని సురక్ష హాస్పిటల్ సమీపంలో౼ా ౼శ్గీ పేరుతో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడనీ తెలిపారు. గత జూలై 25న మొబైల్ ఛార్జర్లు, డిస్‌ప్లేలు, ఇతర యాక్సెసరీస్ అవసరం కావడంతో బాధితుడు ఇన్‌స్టాగ్రామ్‌లో మొబైల్ స్పేర్ పార్ట్స్ కోసం వెతికాడు.ఈ క్రమంలో సయ్యద్ సమీర్ 4780 అనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా రాజ్ లేడ్ ముంబై పేరుతో ఉన్న మరో ఐడీని గుర్తించాడనీ.. అందులో ఉన్న నంబర్‌కు ఫోన్ చేయగా, మొబైల్ స్పేర్ పార్ట్స్, యాక్సెసరీస్ అందుబాటులో ఉన్నాయని, ముందుగా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లిస్తే కొరియర్ ద్వారా సరుకులు పంపిస్తామని నిందితులు నమ్మించారనీ అన్నారు. వారి మాటలను నమ్మిన బాధితుడు జూలై 25 నుంచి ఆగస్టు 8 వరకు పలు విడతల్లో వారు సూచించిన ౼= కోడ్ కు మొత్తం రూ.2,18,000 ఆన్‌లైన్‌లో చెల్లించాడు. అనంతరం నిందితులు వాట్సాప్ ద్వారా కొరియర్ రసీదును పంపించి, మజిసా ఎయిర్ ఎక్స్‌ప్రెస్ ద్వారా సరుకులు అందుతాయని తెలిపారు.రవాణా సమస్యల కారణంగా ఆలస్యం అవుతుందని చెబుతూ బాధితుడిని మరింత నమ్మించారనీ తెలిపారు. ఆగస్టు 22న సమీపంలోని మజిసా ఎయిర్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయానికి వెళ్లి సరుకులు తీసుకోవాలని నిందితులు చెప్పడంతో బాధితుడు ఇచ్చోడ, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఆ కార్యాలయం కోసం వెతికాడు.అయితే అలాంటి కార్యాలయం కనిపించకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు.వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో 19 రాష్ట్రాల్లో 140 మందిని మోసం చేసినట్లు, సుమారు 140 మంది బాధితుల వద్ద రూ.5,30,33,494, కోట్లకు పైగా మోసం చేసినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ప్రకాశ్ కుమార్ మొబైల్ షాప్ వ్యాపారం, కిలావా, దబల్, సాంచోర్, జాలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన వ్యక్తినీ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. రూ 1 లక్ష నగదు,రెండు మొబైల్ ఫోన్లు స్వాదినం చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికల్లో తక్కువ ధరలకు మొబైల్ స్పేర్ పార్ట్స్, ఇతర వస్తువులు అందిస్తామని చెప్పే వ్యక్తులను నమ్మి ముందుగా డబ్బులు చెల్లించవద్దని సూచించారు

# క్యాంప్ ఆఫీసుపై దాడి.. భగ్గుమన్న కుంభం

**-ఇది రాజకీయం కాదు.. ప్రజాస్వామ్యంపై దాడి:ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి -ఓపికను చేతకానితనంగా భావించొద్దంటూ హెచ్చరిక -క్యాంప్ కార్యాలయాన్ని గోపంచకంతో శుద్ధి చేసిన కాంగ్రెస్ నేతలు**





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,సెప్టెంబరు 2: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నాయకులు,కార్యకర్తలు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.మంగళవారం జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం భువనగిరి క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు,నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేయాలే తప్ప దాడులు,హింసకు పాల్పడటం సరికాదన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా వేదిక అని,అలాంటి కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.మారణాయుధాలతో కార్యాలయంపై దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.బీజేపీ నాయకత్వంపై విమర్శలు చేస్తూ..ఢిల్లీ నాయకత్వం ఆదేశాలతో రాష్ట్రంలోని బీజేపీ నేతలు గుండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ సంయమనం పాటించిందని,తమ ఓపికను బలహీనతగా భావించవద్దని అన్నారు.హద్దులు దాటితే ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే గట్టిగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.ఇటీవల నల్గొండలో మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ప్రస్తావించిన ఎమ్మెల్యే..రాష్ట్రంలో రాజకీయ హింసకు స్వస్తి పలకాలని బీజేపీని డిమాండ్ చేశారు.బీజేపీ ఒకవైపు ధర్మం,రాముడి పేరు ప్రస్తావిస్తూ మరోవైపు హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. దాడి ఘటన అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించారని ఎమ్మెల్యే తెలిపారు.బుధవారం క్యాంప్ కార్యాలయాన్ని గోపంచకంతో శుద్ధి చేసినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహించదని,ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే రాజకీయ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చేపడుతున్న 'తెలంగాణలో 1000 రోజుల దగా' కార్యక్రమంపైనా ఎమ్మెల్యే విమర్శలు



చేశారు.ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాలు,అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలకు ఆ పార్టీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడాన్ని ప్రస్తావిస్తూ ప్రజా సమస్యలపై చర్చకు ఆయన ముందుకు రావాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు,గత ప్రభుత్వ నిర్ణయాలపై బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో నిర్మాణాత్మక విమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని,అయితే దాడులు,హింస,బెదిరింపులను మాత్రం సహించబోమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి,పట్టణ కౌన్సిలర్లు,పీఏసీఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు,పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కో-ఆప్షన్ సభ్యులు,డీసీసీ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం...

యాదాద్రి(బీబీనగర్) సెప్టెంబర్ 02 ప్రజాదర్బార్ : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామం టోల్గేట్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైయస్సార్ తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్మరణీయం అని, ప్రజల కష్టాలను పాదయాత్ర ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన రాష్ట్రపాలన సాగించారనీ అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, రైతు రుణాల ఉపశమనం వంటి కీలక నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగానికి అండగా నిలిచారనీ, ఆరోగ్యశ్రీ,108 అత్యవసర సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పేద ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాల ద్వారా పేద కుటుంబాలకు విద్య, వైద్యం మరింత చేరువ చేశారనీ అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన వైఎస్సార్ పాలనను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ స్ఫూర్తిగా తీసుకుంటుందని, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన ప్రజాసేవా స్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందనీ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సతిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, గూడూరు



నిఖిల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, గూడూరు సర్పంచ్ బింగి అలివేలు శ్రీనివాస్, జనా సత్య నారాయణ, బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు టంటం రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ లు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, బండారు ఆగమయ్యగౌడ్, బీబీనగర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, సోమ శివకుమార్, కట్ట వినోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, నాయకులు బెండే ప్రవీణ్, సామల వేణు, రాళ్లబండి మహేష్, కాసుల మహేష్ గౌడ్, పాశం మహిపాల్, రోడ్డ శ్రీనివాస్, దేశం విజయ్, కాసుల సాయి, మహేష్, పొట్ట శరత్, జహంగీర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న రంగంలో రాణించాలి -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవా రం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆయన సందర్శించారు.విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యాభ్యాసం,భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు.పదో తరగతి పరీక్షలపై అనవసర ఒత్తిడికి గురికావద్దని,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాలలో విద్యాబోధన,భోజనం,పారిశుద్ధ్యం,మౌలిక వసతులను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికా హారం అందించాలని, కిచెన్,మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలు,స్టడీ మెటీరియల్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధికారి మాధవి,ప్రిన్సిపాల్ స్వప్న జెల్ల,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ బర్త్‌డే.. జనసేన సేవా బాట



యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా జనసేన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.అలాగే బీబీనగర్ కొండమడుగు గ్రామంలోని మంగళ మైసమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మచ్చ కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ లు పల్లపు మహేష్,జూపల్లి గణేష్,భువనగిరి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండీ మోసిన్,వలిగొండ మండల అధ్యక్షుడు మేడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికుల వేతనాలు పెంచాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఊదరి వరలక్ష్మి డిమాండ్ చేశారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిపాలనాధికారి అంజిరెడ్డికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఎన్నికల హామీ మేరకు కనీస వేతనం పెంచడంతో పాటు గుర్తింపు కార్డులు,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని,జీవో 94 ప్రకారం వంట ఏజెన్సీల్లో 'త్రీ ఉమెన్' కమిటీని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కార్మికులు అనిత,విజయ,పూలమ్మ,శారద తదితరులు పాల్గొన్నారు.

## శిశుగృహంలోని ఇద్దరు కవలల దత్తత ప్రక్రియ పూర్తి

ఆదిలాబాద్ ప్రజాదర్బార్ ప్రతినిధి సెప్టెంబర్2 నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న దంపతులకు పారదర్శక విధానంలో చిన్నారులను దత్తత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం స్థానిక విద్యానగర్‌లోని జిల్లా శిశుగృహం సంరక్షణలో ఉన్న 4 ఏళ్ల కవల పిల్లలను కలెక్టర్ తన చేతుల మీదుగా తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరుకు చెందిన ఎస్. సెంథిల్ కుమార్– విజయలక్ష్మి దంపతులకు చట్టబద్ధంగా అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (జూ=ూ) పోర్టల్ ద్వారా ఎస్. సెంథిల్ కుమార్, శబరీష విజయలక్ష్మి దంపతులు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు పరిశీలన, చిన్నారులను స్వయంగా ఆ దంపతుల చేతులకు అందజేసినట్లు వివరించారు. దత్తత తీసుకున్న పిల్లలను ప్రేమతో, బాధ్యతాయుతంగా పెంచి ఉత్తమ భవిష్యత్తును అందించాలని దంపతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, శిశుగృహ మేనేజర్ విజయలక్ష్మి, లీగల్ అధికారి రమేష్, సోషల్ వర్కర్, ఆయాలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేగం వద్దు.. ప్రాణం ముద్దు!

**మోటకొండూరులో రోడ్డు భద్రతపై అవగాహన**



మోటకొండూరు, ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2: రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు మోటకొండూరు మండల కేంద్రంలోని అరేగూడెం రోడ్డు నుంచి మోటకొండూరు ప్రవేశ మార్గం వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి యాదవ్ వాహనదారులకు పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతర వాహనదారుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా యువత వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఐ కుమారస్వామి యాదవ్ తెలిపారు.

## గిరిజన తండాలకు తాగునీటి సౌకర్యం



యాదాద్రి(బీబీనగర్) సెప్టెంబర్ 02 ప్రజాదర్బార్ : బీబీనగర్ మండలం రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోనీ గిరిజన తండాల తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.5 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో కొక్యాగాని తండలో 230 మీటర్లు, గోపగాని తండలో 470 మీటర్లు మొత్తం 700 మీటర్ల పైప్‌లైన్ నిర్మాణానికి పనులను బుధవారం స్థానిక సర్పంచ్ బానోతు గోపి నాయక్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల తాగునీటి సమస్యను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఈ పనులు పూర్తయితే ఆయా తండాల ప్రజలకు తాగునీటి సమస్య తగ్గుతుందని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన తండాల అభివృద్ధికి, ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాలాజీ నాయక్, సూర నాయక్, పచ్య నాయక్ మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్, ఉప సర్పంచ్ బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం..! పర్యవరణాన్ని పరిరక్షిద్దాం..!

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 02 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భాద్రపద మాంసం సెప్టెంబర్ నెల14 తారీకు నుండి 22 తారీకు వరకు గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని పురం వీధులలో మొట్ట,మొదటి సారిగా ప్రజలు అత్యంత వైభవ ముగా జరుపుకునే నవరాత్రి మహోత్సవాలలో మట్టి గణప తులను పూజిం చి,పర్యావరణాన్ని పరిరక్షించాలని మిత అయ్యల్వార్ పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు.భక్తులు ఆధ్యా త్మికతో భక్తి శ్రద్ధలతో ప్రజలు విద్యార్థులు,వ్యాపారస్తులు వినాయక చవితిని జరుపు కోవడం వలన అవిఘ్నాలు తొలగిపోయి,వి ఘ్నాలు చేకూరుతాయని పురాణాలు, చరిత్ర చెబుతుదన్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు గణపయ్యను పూజిస్తారని మట్టి గణపతి, ప్రతిమలను పూజించడం గ్రామీణ,పట్టణ ప్రాంతాల ,వీధులలో,గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు.మట్టి గణప తులను పూజించడం వలన పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుంద న్నారు.

# ముత్తారం మండల కేంద్రంలోని రహదారి పనులకు రాజకీయ అడ్డంకులేనా?

# గంగాపురిలో ప్రారంభమై ఓడేడు లో పూర్తయినా..ముత్తారంలో మాత్రం ఎందుకు జాప్యం?







ముత్తారం,సెప్టెంబర్02(ప్రజాదర్బార్) మంథని నియోజకవర్గంలోని గంగాపురి నుండి ఓడేడు వరకు ప్రధాన రహదారి పనులు ప్రారంభమై పూర్తవుతున్నప్పటికీ,ముత్తారం మండల కేంద్రం పరిధిలో మాత్రం రహదారి పనులు ప్రారంభంకాకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.మండల కేంద్రం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కోరుతున్నట్లు తెలుస్తుండగా,అదే పార్టీలోని మరో వర్గం నాయకులు నాలుగు లైన్ల రహదారి అవసరం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.మండల కేంద్రంలో నాలుగు లైన్లతో కూడిన రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రహదారికి నిధులు మంజూరు చేసినందుకు గాను మంత్రి ఫోటోకీ నాయకులు ఒకరి మీంచి ఒకరు పాలాభిషేకంలు చేస్తిరి అది గొప్పలకేనా అని స్థానిక ప్రజలు చర్చించుకున్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి.రహదారి విస్తరణ అంశం రాజకీయ వివాదంగా మారిందా? అనే చర్చ మండల కేంద్రంలో జోరుగా సాగుతోంది.రాజకీయ నాయకుల రాజకీయతో ప్రజల ప్రయాణానికి తప్పని తిప్పలు ప్రధాన రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు నరకయాతన ఎదుర్కొంటున్నారు.రహదారిపై ఉన్న గుంతలు,దుమ్ము,ధూళితో వాహనదారులు,పాదచారులు అవస్థలు పడుతున్నారు.వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు కూడా ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిత్యం పాఠశాలలు,కార్యాలయాలు,ఆసుపత్రులు,వ్యాపార అవసరాల కోసం రాకపోకలు సాగించే ప్రజలు రహదారి పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ఏమైంది? గత ఎన్నికల సమయంలో ముత్తారం ప్రధాన రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ,ప్రస్తుతం పనులు ముందుకు సాగకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.హామీలు ఇచ్చినవారు ఇప్పుడు రహదారి పనుల విషయంలో కొంతమంది నాయకుల కోసం వందలాది మందిని ఇబ్బంది పెడితు పొంతన లేని మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు ఇప్పటికైనా నాయకులు నాలుగు లైన్ల రోడ్డు సెంట్రల్ లైటింగ్ సిస్టం పై స్పష్టత ఇవ్వాలని రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో రహదారి విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఎందుకు?అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నాలుగు లైన్ల రహదారి సాధ్యమా? కాదా? అన్న విషయాన్ని సంబంధిత అధికారులు స్పష్టంగా ప్రకటించి,ప్రజలకు వాస్తవ పరిస్థితిని తెలియజేయాలని వెంటనే పనులు ప్రారంభించి ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పనులపై ఇకనైనా జాప్యం చేయకుండా సంబంధిత శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.నాలుగు లైన్ల రహదారి నిర్మాణం విషయంలో ఉన్న సందిగ్ధతకు తెరదించి,నాణ్యమైన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని.ప్రజల ఇబ్బందులను రాజకీయాలకు అతీతంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

# పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

**- ప్రజాపాలనలో సంక్షేమం--అభివృద్ధికి పెద్దపీట.. - తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం - మున్సిపల్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 110 కోట్లతో కాగ్నా నదితో త్రాగునీరు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**తాండూర్ సెప్టెంబర్ 2( ప్రజా దర్బార్)** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి, దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని తెలంగాణపై మోపారని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి విమర్శించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే బీఆర్ఎస్ కౌన్సిలర్లు అనవసర ఆరోపణలు చేస్తూ వాస్తవాలను ప్రజల దృష్టి నుంచి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని మనోహర్‌రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఉన్న రేషన్ కార్డుల్లో కనీసం పిల్లల పేర్లు కూడా చేర్చని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 35 లక్షల రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సుమారు రూ.6 వేల కోట్లతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించామని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నానని మనోహర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.110 కోట్ల నిధులతో కాగ్నా నది నుంచి తాగునీటిని తీసుకువచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.తాండూరు పట్టణంతో పాటు యాలాల్, యాలాల మండలాలకు చెందిన 14 గ్రామాలకు కూడా తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. విద్యారంగానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తాండూరులో 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు.మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చిద్దామని తాము చెబుతున్నప్పటికీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశాల నుంచి వెళ్లిపోతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఎన్ని గంటలైనా కౌన్సిల్‌లో కూర్చునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.జిల్లా ఆస్పత్రిని తరలిస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మనోహర్‌రెడ్డి విమర్శించారు. గత 30 సంవత్సరాల్లో ఐసీయూ సౌకర్యాన్ని తీసుకురాలేని వారు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాండూరు జిల్లా ఆస్పత్రిలో ఐసీయూ సౌకర్యాన్ని మంజూరు చేస్తున్నామని తెలిపారు.అలాగే ఆస్పత్రిలో ల్యాబ్ సేవలను మెరుగుపరిచామని, కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆస్పత్రిలో సకాలంలో జీతాలు చెల్లించని ఏజెన్సీలను రద్దు చేసి, సేవలను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టామని తెలిపారు.తాండూరులో ఏటీసీ సెంటర్‌ను సుమారు రూ.60 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం శిలాఫలకాలకే పరిమితమైన కార్యక్రమం కాదని, వాస్తవంగా నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కేంద్రం ద్వారా స్థానికంగా చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకువస్తున్నామని మనోహర్‌రెడ్డి తెలిపారు. తాండూరు--వికారాబాద్ రహదారి అభివృద్ధికి పనులు చేపడుతున్నామని చెప్పారు. బషీరాబాద్ ప్రాంతంలో రూ.35 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.గతంలో కేవలం జీవోలు, శిలాఫలకాలకే పరిమితమైన ప్రాజెక్టులను తమ ప్రభుత్వం వాస్తవ రూపంలోకి తీసుకువస్తోందని అన్నారు.కోటిపల్లి ప్రాజెక్టు విషయంలో గత పాలకులు కనీసం చట్టెడు మట్టి కూడా తీయలేదని ఎమ్మెల్యే విమర్శించారు. తమ ప్రభుత్వం రూ.80 కోట్ల నిధులతో ప్రాజెక్టు పనులు చేపట్టి ఇప్పటికే సుమారు 60 శాతం పనులు పూర్తి చేసిందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే సుమారు 9,400 ఎకరాలకు సాగునీరు అందుతుందని, పెద్దేముల్ మండలంలోని 14 గ్రామాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. బషీరాబాద్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని గతంలో ఇచ్చిన హామీలు కేవలం జీవోలకే పరిమితమయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బషీరాబాద్‌లో 30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.తాండూరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు హ్యామ్ విధానంలో సుమారు రూ.300 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని మనోహర్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి రాకపోకలు సులభతరం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమన్నారు.బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పిదాల కారణంగానే ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు తమపై బట్టకాల్చి మీద వేసే విధంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలను పట్టించుకోకుండా తాండూరు నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు.ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటూ తాండూర్ పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శవంతమైన తాండూర్ పట్టణాన్ని నిర్మించడమే లక్ష్యంగా కౌన్సిలర్స్ పని చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

**- అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండేలా చర్యలు: అదనపు కలెక్టర్ విక్టర్**



**కామారెడ్డి, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి ):** కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్-2026 పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్లకు నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, విచారణల పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో అర్హత లేని, మరణించిన లేదా ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని విక్టర్ తెలిపారు.క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత లేని లేదా మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7, పేరు, చిరునామా తదితర వివరాల మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ కోరారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ప్రొ. డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో భయం తొలగించేందుకు అబాకస్




**దండేపల్లి,సెప్టెంబర్ 02(ప్రజా దర్బార్) :** విద్యార్థులలో గణితం పట్ల భయం తొలగించేందుకు అబాకస్ ఎంతగానో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి మంత్రి రాజు అన్నారు. దండేపల్లి మండలం ద్వారకా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అబాకస్ ప్రత్యేక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గణితంపై ఉన్న భయాన్ని తొలగించి ఆసక్తిని పెంచడంలో అబాకస్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అబాకస్ శిక్షణ ద్వారా పిల్లల్లో గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితత్వంతో పూర్తిచేసే నైపుణ్యం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఆధునిక, నాణ్యమైన విద్యా కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం, గౌరవం మరింత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.?పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీరటి సురేష్ మాట్లాడుతూ అబాకస్ సాధన వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మరియు ఆలోచనా శక్తి అద్భుతంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.?ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి ఇప్ప సురేందర్, ఉపాధ్యా యులు లావణ్య, సౌజన్య, శాంత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .ఫోటో రైటప్ : విద్యార్థులకు అబాకస్ పుస్తకాలు అందిస్తున్న మండల విద్యాధికారి.

# సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం చేయాలి

**-- జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ప్రజా దర్బార్ రెబ్బెన (02-09-2026):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని ఇంటర్మీడియట్ విద్యార్థుల సిలబస్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం రెబ్బెన మండలం ఇందిరానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకుల హాజరు, తరగతి గదులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు కంప్యూటర్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, వైద్య సేవలను పరిశీలించారు. చిన్నచిన్న కారణాలతో రోగులను ఇతర ఆసుపత్రులకు పంపకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సుఖప్రసవానికి చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**నకిలీ లింకులు, ఆకర్షణీయ ఆఫర్లను నమ్మొద్దు.. 1930కు ఫిర్యాదు చేయాలి**



**సదాశివనగర్, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్ ప్రతినిధి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ సూచించారు. సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఐ4జ కామారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్, సైబర్ క్రైమ్ బృందంతో కలిసి ప్రజలకు డిజిటల్ లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఖు×, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగించే సమయంలో న్యూ,ా×చీ, పాస్‌వర్డ్, జు,ఎ, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.ఆన్‌లైన్ షాపింగ్‌లో తెలియని వెబ్‌సైట్లు, నకిలీ లింకులు, తక్కువ ధరల పేరుతో వచ్చే ప్రకటనలు, ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి మోసపోవద్దన్నారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పెట్టుబడి మోసాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, యాప్‌లు, వెబ్‌సైట్లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని, అలాగే ఇ్వఇ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఎస్సై నరేష్ తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల అప్రమత్తతే కీలకమని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించి సైబర్ సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

# ఇన్‌చార్జ్ ఎంఈఓగా భూక్యా శంకర్ బాధ్యతల స్వీకరణ

**- సునీత పదవీ విరమణతో భూక్యా శంకర్‌కు ఇంచార్జ్ బాధ్యతలు**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 02, ప్రజాదర్బార్:**భీమదేవరపల్లి మండల ఇంచార్జ్ మండల విద్యాధికారిగా మాణిక్యపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా శంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన సునీత పదవీ విరమణ పొందడంతో, ఆమె స్థానంలో భూక్యా శంకర్‌కు ఇంచార్జ్ ఎంఈఓగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, పలువురు విద్యావేత్తలు భూక్యా శంకర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని భూక్యా శంకర్ తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, మండలంలోని విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయుడిగా భూక్యా శంకర్‌కు ఉన్న అనుభవం, సేవాభావం మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆయన ఆధ్వర్యంలో మండలంలో విద్యాభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- సెప్టెంబర్ 4లోగా 3,408 ఇళ్ల ప్రతిపాదనలు పంపాలి: అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**



**కామారెడ్డి, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి ):** కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా కేటాయించిన 3,408 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలను సెప్టెంబర్ 4లోగా సమర్పించాలని ఆదేశించారు. రెండో విడతలో ఇప్పటికే మంజూరైన 1,704 గృహాలకు వెంటనే మార్కౌట్ ఇచ్చి, లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మొదటి దశలో మంజూరైన ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో ఇళ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్.వై. గిరి సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం సకాలంలో అందించి, సొంతింటి కలను సాకారం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (గృహములు), ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శిరీషని హత్య చేసిన అంతకుడిని కఠినంగా శిక్షించాలి..

**- డాక్టర్ గడల శ్రీనివాసరావు**

**- మృతురాలు శిరీష కుటుంబానికి 30,000 ఆర్థిక సాయం అందించిన గడల శ్రీనివాసరావు**




**భద్రాద్రి సెప్టెంబర్ 2 ప్రజా దర్బార్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మం డలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి శిరీష పై అత్యాచారం చేసి హత్యచే సిన దుండగుడిని ఎన్కౌంటర్ చేయాలి జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు గారు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాను మాటలాడుతూ మారు మూల గిరిజన ప్రాంతానికి చెందిన శిరీష నర్సింగ్ విద్యాభ్యాసం చేసి కుటుంబ పోషణ కోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తుందన్నారు. శిరీషను ఓ వ్యక్తి హత్యచేసి,అత్యాచారం చేయడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు గిరిజన మహి ళలకు రక్షణ కరువైందని అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే శిక్ష పడే విధంగా చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు 30,000 ఆర్థిక సహాయం అందించారు.

# బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రామారావు యాదవ్



**వరంగల్(ప్రజాదర్బార్)03ఆగస్టు :** సమస్త వెనుకబడిన తరగతుల హక్కుల సాధనే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న గ్రేటర్ 17వ డివిజన్ వసంతపురానికి చెందిన కడిదల రామారావు యాదవ్‌కు కీలక బాధ్యతలు దక్కాయి. ఆయన చేస్తున్న నిర్విరామ కృషికి గుర్తింపుగా తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. సబ్బండ వర్ణాలకు అతీతంగా అణగారిన సమాజంలో చైతన్యం నింపుతూ, రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆ ప్రకటనలో ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అగ్ర నాయకత్వం ప్రతాపగిరి విజయ్ కుమార్, చెవ్వ మొగిలి యాదవ్, బర్కం రామ్మోహన్ గంగపుత్ర, ప్రతాపగిరి గోవర్ధన్ మేదరి, గోగికల్ క్రాంతి కుమార్ ఆరెకటిక, బేతు రాజు పద్మశాలి, అలాగే ఉమ్మడి ఓరుగల్లు ప్రతినిధులు కటకం విజయ్ కుమార్ నేత, అల్లపు శ్యాంసుందర్ వడ్డెర, కర్రు రాజేందర్ మున్నూరు కాపు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులకు నూతన సారథి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ స్థిరాస్తి పత్రాల రిజిస్ట్రేషన్‌కు సహకరించిన మాజీ సబ్‌రిజిస్ట్రార్ అరెస్ట్.రూ.4.11 కోట్ల గృహ రుణాల మోసం

**కీసర,సెప్టెంబర్ 02 ప్రజా దర్బార్:** నకిలీ స్థిరాస్తి పత్రాలతో మోసపూరిత రిజిస్ట్రేషన్లు,గృహ రుణాల మోసాలకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి కీసర సబ్‌రిజిస్ట్రార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు స్థిరాస్తి మోసం కేసుల్లో కీలక నిందితుడిగా పేర్కొంటున్నా9 మొహమ్మద్ యూసుఫ్-ఉర్-రహ్మాన్ను సెప్టెంబర్ 1న సాయంత్రం 6 గంటలకు అదుపులోకి తీసుకుని,అనంతరం అరెస్ట్ చేసి కోర్టు ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం ఆయనను జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసింది.కీసర పోలీసుల వివరాల ప్రకారం.క్రైం నంబర్ 928/2025తో పాటు 723/2021, 714/2025, 419/2025, 241/2025, 195/2023, 84/2026 కేసుల్లో నిందితుడి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. రియల్ ఎస్టేట్ మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్లు, జీపీఏ హోల్డర్లు,నకిలీ విక్రేతలు,ఇంపర్సనేటర్లు తదితరులతో కలిసి నకిలీ,కల్పిత,తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిపినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయని పోలీసులు తెలిపారు.రూ.4.11 కోట్ల గృహ రుణాల మోసం, క్రైమ్ నెంబర్ 928/2025 దర్యాప్తులో భాగంగా నిందితులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను గుర్తించి వారి పేర్లపై నకిలీ స్థిరాస్తి పత్రాలు సృష్టించి వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల నుంచి గృహ రుణాలు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటివరకు 11 మోసపూరిత గృహ రుణ లావాదేవీల ద్వారా సుమారు రూ.4.11 కోట్లను మోసపూరితంగా పొందినట్లు వెల్లడైంది.రుణాలు పొందిన అనంతరం కొంతకాలం ఈయంఐలు చెల్లించి బ్యాంకులకు అనుమానం రాకుండా వ్యవహరించి, ఆ తర్వాత చెల్లింపులు నిలిపివేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.డిఫాల్ట్ అనంతరం ఆస్తులను పరిశీలించగా కొన్ని ఆస్తులు వాస్తవంగా లేకపోవడం,సర్వే నంబర్లు,ప్లాట్ నంబర్లు మార్చడం, నకిలీ లింక్ డాక్యుమెంట్లు వినియోగించడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ రికార్డుల పరిశీలన కీసర ఎస్ఆర్ఓలో ా9 సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేసిన సమయంలో పలు అనుమానాస్పద సేల్ డీడ్లు రిజిస్టర్ అయినట్లు పోలీసులు గుర్తించారు.2021,2022 సంవత్సరాలకు చెందిన పలు సేల్ డీడ్లను నిందితులు అనంతరం బ్యాంకులు,హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల వద్ద టైటిల్ లేదా సెక్యూరిటీ పత్రాలుగా ఉపయోగించి రుణాలు పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.రిజిస్ట్రేషన్ రికార్డులు, వివాదాస్పద సేల్ డీడ్లు, జిపిఏ/ఏజిపిఏ పత్రాలు,థంబ్ ఇంప్రెషన్,బయోమెట్రిక్ రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు,ఇతర నిందితుల వెల్లడింపులను పోలీసులు పరిశీలిస్తున్నారు.మరింత లోతుగా దర్యాప్తు ా9ను విచారించిన సమయంలో పలు రిజిస్ట్రేషన్లు,ఇతర నిందితులతో సంబంధాలు, సంబంధిత పత్రాలకు సంబంధించిన కీలక సమాచారం లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆయన నివాసం నుంచి కేసులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాల ప్రతులు, ఇతర డాక్యుమెంటరీ ఆధారాలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం బ్యాంకు లోన్ ఫైళ్లు, టైటిల్ వెరిఫికేషన్ నివేదికలు,మార్టేజ్ పత్రాలు,కేవైసి వివరాలు,బ్యాంకు ఖాతాలు,ఆర్థిక లావాదేవీలు,డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ ఆధారాలను పోలీసులు విశ్లేషిస్తున్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు మోసం ద్వారా వచ్చిన డబ్బు, ఆస్తులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజలు స్థిరాస్తి కొనుగోలు లేదా తమ పేర్లపై రుణాలు తీసుకునే ముందు టైటిల్, లింక్ డాక్యుమెంట్లు, సర్వే నంబర్లు, ప్లాట్ నంబర్లు తదితర వివరాలను సంబంధిత రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో






ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా నకిలీ పత్రాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్-100కు తెలియజేయాలని కోరారు.ఈ కేసుల దర్యాప్తు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతీ, ఐపీఎస్ పర్యవేక్షణలో, జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి కీసర సీఐ ఆర్కేపల్లి ఆంజనేయులు మార్గదర్శకత్వంలో కొనసాగుతోంది.

## దళిత హక్కులపై బీజేపీ నిరసన



**తాండూర్, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్):** దళిత సమాజానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు డిమాండ్ చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మాదారం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి చిత్రంతో కూడిన ఫలకాలు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటాన్ని అవమానించిన ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహనీయుల చిత్రాలను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ఎస్సీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాలు, గృహాలు, భూమి, ఆర్థిక సాధికారతతో పాటు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు సకాలంలో అందించాలని కోరారు. దళితుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్‌కుమార్, జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, కార్యదర్శి గాదె రాజేశం, నాయకులు ఆవుల చందు, ఆనంద్, త్రినాథ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాల మేరకు నీటిని విడుదల చేస్తాం

**నిజాంసాగర్ (జుక్కల్) సెప్టెంబర్ 2, ప్రజాదర్బార్:** రైతుల అవసరాల మేరకు సాగునీటిని విడుదల చేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,బాన్స్ వాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారంనిజాంసాగర్ ప్రాజెక్టు హెడ్ స్లూయిస్ జలవిద్యుత్ కేంద్రం గేట్లకు అనుసంధానంగా ఉన్న నీటిపారుదల శాఖ గేట్ల ద్వారా ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు వానకాలం సీజన్ కు గాను ప్రాజెక్టు గేట్ల వద్ద పూజలు నిర్వహించి గేట్లను ఎత్తి సాగు నీటిని ప్రధాన కాల్వ లోనికి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు లక్ష 30 వేల ఎకరాలు ఉందని తెలిపారు.రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిజాం సాగర్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని 15 రోజుల వరకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయకట్టు రైతులు సాగునీటిని వృధా చేయవద్దని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీదేవి,బాన్స్ వాడ ఆర్డీఓ రవీందర్



రెడ్డి,బాన్స్ వాడ ఎస్ ఈ దక్షిణామూర్తి,నిజాంసాగర్ ప్రాజెక్టు ఈఈ కిమ్య నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్,ఎఎంసి చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాపండరి, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గంగి రమేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ బోయిని హరిన్ కుమార్, సర్పంచ్ లు,రైతులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక

### - ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నాగరాజ్

**సెప్టెంబర్ 2 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి... మండల్...న్యూస్...2** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగానాగరాజు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు మండల నాయకు కార్యకర్తలు నూతన కార్యవర్గా న్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధికార ప్రతినిధి జి.స్వామిప్రధాన కార్యదర్శి మరికల్ దేవస్వామి ప్రధాన కార్యదర్శి -2 కే.స్వామిఉపాధ్యక్షులు బి.యేసు కోశాధికారి నల్లవాల మదిలేటికార్యదర్శులు కే.మాసయ్య పైడాల రాములు సహాయ కార్యద ర్శి నరసింహ కార్యవర్గ సభ్యుడు చిన్న రాములు ఎన్నికయ్యారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎంఎస్పీ అధికార ప్రతినిధి చెల్లెపాటి రాజమౌళి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో రాజ్యాధికారం



సాధించేందుకు మాదిగలు మాదిగ ఉప కులాలు ఐక్యంగా పనిచేయాలని పిలుపు ని చ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు పరశు రా ముడు, దేవుని తిర్మలాపూర్ గ్రామ అధ్యక్షుడు బాబు, గంట్రావుపల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్,మరికల్ నాయకులు స్వామి ,దేవస్వామి,చె న్నపురావుపల్లి నాయకులు యేసేపు,మహాజన స్టూడెంట్ ఫెడరేషన్ కో ఇన్చార్జి రమేష్,ని తీష్,శ్రీశైలం తదితరులు పాల్గొ న్నారు

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

### - మున్నూరు కాపు సంఘం సత్తుపల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):** మున్నూరు కాపు సంఘం సత్తుపల్లి ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్డు కౌన్సిలర్ తోట సుజలా రాణి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడని అన్నారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి స్ఫూర్తినిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్




మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుంకర వాసు, అక్షింతల చంటి, నల్లాకుల సూరిబాబు, రంగశెట్టి చంటి నాయుడు, సింగవరపు నరేష్, ఆళ్ల నరేష్, మలిశెట్టి పవన్, కాల్నెని సాయిరాం, బత్తుల పవన్, ఖమ్మంపాటి దుర్గ, ఆదిమూలం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**జన్నారం, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్)** జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగ్రూక్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ కొనుగోళ్లు, పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకసారి ఉపయోగించే సంకేత సంఖ్యలు, వ్యక్తిగత గుర్తింపు సంఖ్యలు, కార్డు ధృవీకరణ సంఖ్యలు, ఏకీకృత చెల్లింపు సంకేత సంఖ్యలు, బ్యాంకు ఖాతా వివరాలు, సంకేతపదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద అనువర్తన ఫైళ్లు, అనువర్తనాలను డౌన్‌లోడ్ చేయడం చేయరాదని సూచించారు.నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాలు, మోసపూరిత సందేశాలు, నకిలీ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్టు వంటి సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. సైబర్ మోసానికి



గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో పాటు జాతీయ సైబర్ నేరాల నివేదిక పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.“అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట -- సురక్షితమైన డిజిటల్ సమాజమే మన లక్ష్యం “అని ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు .

## వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

### - మహానేత సేవలు చిరస్మరణీయం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 02 (ప్రజాదర్బార్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ,వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని, ఆయన ఆశయాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు వైఎస్సార్



బాటలోనే అమలవుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పల్లె రాజు, కౌన్సిలర్లు దాముక శిరీష, భీమా మల్లేష్, కూతురు ప్రభాకర్,గుర్రం శ్రీనివాస్, నాయకులు ప్రకాష్, రాజం, సత్యనారాయణ, ప్రేమ్ సాగర్,బోనగిరి రవీందర్,పార్టీ శ్రేణులు,మహిళా నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం

**కాళేశ్వరం, సెప్టెంబర్ 02, ప్రజాదర్బార్:** మహదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని దిగ్విజయం చేశారు. మంథని నియోజకవర్గ నాయకులు కాల్వ రాజశేఖర్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ సమాజ సేవకు అంకితభావంతో ఉంటారని, వారి ఆశయాలు స్ఫూర్తితోనే ఈ రక్తదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అత్యవసర సమయాల్లో ఎంతోమందికి ఇవి సహాయపడుతుందని కోరుకుంటూ రక్తదాతలు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మహాదేవపూర్ కేంద్రంలో గొప్ప స్ఫూర్తిని నింపింది. అలాగే పోలోజు అవినాష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా పూర్తయింది ఈ స్ఫూర్తిని అందించిన ప్రతి ఒక్కరికి, రక్తదానం చేసిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు




శేషాద్యాల రాజేష్, నారా రవికాంత్, చిర్ర రాకేష్, కలుగూరి విజయ్, తలారి ఉదయ్ కాంత్, రామ్ శెట్టి రాకేష్, సాగర్ల మహేందర్, బుర్రి రాకేష్, అంబాల రాజకుమార్, చందు, గట్టు సందీప్, కాటారం నాయకులు జనగాం పవన్, భూపాలపల్లి నాయకులు గోనె మహేందర్, సిద్ధం రవి, వంగ శారద, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి

**మహాదేవపూర్, ప్రజాదర్బార్, సెప్టెంబర్ 02,** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం అశోక్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ.వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమం వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు,స్థానిక సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ,సర్పంచ్ లు సమ్మిరెడ్డి, గట్టయ్య,మాజీ సర్పంచ్ విలాస్ రావు, మైనార్టీ అధ్యక్షులు ఎజాస్,దేవస్థానం డైరెక్టర్ అశోక్,వరప్రసాద్, రాంమోహన్,కోట సమ్మయ్య, అయిత తిరుపతి రెడ్డి,బుర్రి



శివరాజ్,చేకూర్తి శంకర్, రాఘవేంద్ర,దాగం సంతోష్, జగదీశ్,చెక్రి, గట్టయ్య,వార్డు సభ్యులు ఆశ్రర్ ఖురేషి,హరీష్,స్వామి, నాయుమోద్దీన్, చంద్రశేఖర్, చెన్నూరి వెంకటయ్య, తలారి గట్టయ్య, మోతే సమ్మయ్య, ,షేకిల్,దేవేందర్, లక్ష్మీనారాయణ, చిప్ప జయంత్,జీవన్,మాచర్ల అరుణ్,మహేష్,తదితరులు కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ఆదివాసి సంస్కృతికి ప్రతీక.. పొలాల పండుగను ఘనంగా నిర్వహించాలి

### -ఆదివాసి నాయకుల పిలుపు

**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబరు 2:** ఆదివాసిల ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే పొలాల పండుగను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఆదివాసి నాయకులు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో,ఐకమత్యంతో పండుగ వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ నెల 10న కన్సేకణి, 11న పొలాల అమావాస్య, 12న బడ్గ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. పండుగ సందర్భంగా ఆదివాసి సంప్రదాయాలు, ఆచారాలకు ప్రాధాన్యం ఇస్తూ యువత,చిన్నారులు సైతం భాగస్వాములు కావాలని సూచించారు. ఆదివాసి సమాజం ప్రత్యేకతను చాటే సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ‘మన సంస్కృతి..



మన సంప్రదాయం.. మన పండుగ’ అనే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో ప్రజలు ఐక్యంగా పాల్గొని పొలాల పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో సార్మెడిలు గేడం గణపత్‌రావు,ఆత్రం ఆనంద్‌రావు,మెస్రం భాదిరావు,ఆత్రం మక్కుర్వ, ఏవిఎస్పి జిల్లా అధ్యక్షుడు సెడ్మాకి భగవంత్‌రావు, మాజీ సర్పంచ్ కుంర శ్యాంరావు,తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కుంర చందు,డి.కొద్దు,చి.రాజేష్ తదితరులున్నారు.

## ఆపదలో అండగా సర్పంచ్

### -మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేల ఆర్థిక సాయం

**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబరు 2:** అనారోగ్యంతో పవర్‌గూడ గ్రామానికి చెందిన సోంకాంబ్లే దొండుబాయి (భర్త వెంకట్రావు) బుధవారం మృతి చెందారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.విషాద వార్త తెలుసుకున్న పవర్‌గూడ గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ వెంటనే మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి బాధలో పాలుపంచుకుని మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తనవంతు సహాయంగా రూ.3,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన



బాధ్యతగా భావిస్తున్నానని,కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.దొండుబాయి మృతికి గ్రామస్థులు, బంధువులు సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుమారులు సోంకాంబ్లే దమ్మాపాల్,యేసపాల్, జైపాల్,నాగసేన్‌తో పాటు ఉయిక జ్ఞానేశ్వర్,మడవి కృష్ణ,సోంకాంబ్లే జనార్దన్, గైక్వాడ్ సతీష్,కాంబ్లే అన్నా రావు,భూతలే కిరణ్,కదం అవినాష్, జంగాలపల్లి బాపూ రావు, భూతలే గోవింద్,గైక్వాడ్ గ్యాను,కాంబ్లే అమృత తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

# వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా

**- ప్రజా సంక్షేమానికి వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం దండు నరసింహ**

**- పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. సత్యం ఆధ్వర్యంలో నివాళులు**



సెప్టెంబర్ 2 ప్రజాదర్బార్పెద్దకొత్తపల్లి... మండల్...న్యూస్...1 పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాజీ పీసీసీ అధ్యక్షుడు జననాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ జలయజ్ఞం వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని అన్నారు పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్కే దక్కుతుందని తెలిపారు పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలను కల్పించారని పేర్కొన్నారు రైతులకు ఉచిత విద్యుత్ అందించాలనే నిర్ణయం ద్వారా వ్యవసాయ రంగానికి వైఎస్ఆర్ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని దండు నరసింహ గుర్తు చేశారు ఉచిత విద్యుత్ కోసం కొల్లాపూర్ ప్రాంతంలో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన పోరాటాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఉచిత విద్యుత్ కోసం పోరాడి జైలుకు వెళ్లిన జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉచిత విద్యుత్పై తొలి సంతకం చేయించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు భావిభారత ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఎదగాలని వైఎస్ఆర్ బలమైన ఆకాంక్ష కలిగి ఉండేవారని దండు నరసింహ పేర్కొన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వి. సత్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. సత్యం ముగింపు సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల అవసరాలను తీర్చడం అభినందనీయమని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు మహిళా సంఘాల సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులు అందజేసి వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం దోహదపడుతోందని తెలిపారు అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రూ.500/-కే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు ప్రజా సంక్షేమం పేదల ఆత్మగౌరవం కోసం అమలు చేస్తున్న ఈ పథకాల వెనుక వైఎస్ఆర్ ఆలోచనా విధానం ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తి కనిపిస్తోందని వి. సత్యం పేర్కొన్నారు వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆది ధర్మేందర్, మొట్టే కుర్మయ్య, ఎం.డి. సలీం, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, డైరెక్టర్ కిషన్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు, మాజీ ఎంపీటీసీలు డి. రవికుమార్,బద్య నాయక్,ఉప సర్పంచ్ కె. రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జి. మల్లేష్, బద్య నాయక్, బొల్లె ఈశ్వరయ్య, జె. రాజు, సత్యనారాయణ గౌడ్, నరేందర్ గౌడ్, తలకంటి అనిల్ రెడ్డి, బ్యాగారి మల్లేష్, జనంపేట రాజు, రవి, ముచ్చపోతు శంకర్, బి. సాయి బాబు, పి. రమేష్, ఎల్లస్వామి శేఖర్, సుధాకర్, వినోద్, రామకృష్ణ, శివుడు, ఏ. కృష్ణయ్య, బొల్లె రాములు, వెంకట్ రెడ్డి, రాములు, జి. రాములు, కాశీం, మొట్టే చిన్నయ్య, మొట్టే వెంకటస్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు

## కాంగ్రెస్ మోసపు హామీలపై బి ఆర్ ఎస్ నిరసన



**బెల్లంపల్లి టౌన్ సెప్టెంబర్ 2(ప్రజాదర్బార్ ):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో బి ఆర్ ఎస్ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ, మోసపు హామీల 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు 420 మోసపూరిత హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రాష్ట్రంలోని ప్రజలు,రైతులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాలకు చెందిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. విఫలమైన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రి అంబులెన్స్ ల తనిఖీ

**- అత్యవసర సేవల్లో అప్రమత్తంగా ఉండాలి**

**డివైసిఎంఒ డాక్టర్ మధుకుమార్**



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 02(ప్రజాదర్బార్)**మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ ల పనితీరు, అత్యవసర వైద్య సేవల కొరకై డివైసీఎంవో డాక్టర్ మధుకుమార్ తనిఖీ చేశారు.అంబులెన్స్ లలో ఆక్సిజన్ సిలిండర్లు, ఫ్లో మీటర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, స్ట్రెచర్లు, ప్రాణరక్షక మందుల లభ్యతతో పాటు ఫిట్ నెస్, బ్యాటరీ, సైరన్ వ్యవస్థలను పరిశీలించారు.అత్యవసర సమయంలో గని కార్మికులు, వారి కుటుంబాలకు జాప్యం లేకుండా సేవలు అందించాలని, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని డ్రైవర్లు, సిబ్బందిని ఆదేశించారు. లాగ్ బుక్ పక్కాగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, పార మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం

**- అధికారుల తీరుపై ప్రజా ప్రతినిధుల అసంతృప్తి**





**మునిపల్లి, సెప్టెంబర్ 02 ( ప్రజాదర్బార్ )** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి రామాచారి సూచించారు. బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి 20 శాఖల అధికారులు హాజరుకావడంతో సమావేశం సాఫీగా కొనసాగినప్పటికి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పై అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల పలువురు సర్పంచ్ లు తమ అసంతృప్తి ని బహాటంగానే వెల్లడించారు.సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ ఏఈ పై పలు ఫిర్యాదులు రావడంతో ప్రత్యేక అధికారి రామాచారి స్పందిస్తూ ప్రజాప్రతినిధులు, ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అర్హులైన వారు రేషన్కార్డు కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు పేర్కొనగా, నోటీసులు అందిన ఓటర్ల వద్దకు బీఎల్ఓలు వెళ్లి సమస్యలను పరిష్కరించాలని రామాచారి సూచించారు.

**బిశిథిలావస్థలో ఉన్న పాఠశాలలపై దృష్టి**

గార్లపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ సర్పంచ్ ఈశ్వరప్ప సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రామాచారి మండలంలోని శిథిలావస్థకు చేరిన పాఠశాలల వివరాలను సిద్ధం చేయాలని ఎంఈఓ భీంసింగ్ను ఆదేశించారు. గురుకుల, ఎస్సీ, బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు భోజన విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వార్డెన్లు, ప్రిన్సిపాళ్లను హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.

**బిచెరువు కబ్జాపై ఏఈకి మండల ప్రత్యేకాధికారి ఆగ్రహం**

పెద్దగోపులారం గ్రామ శివారులోని లక్ష్మీనారాయణ చెరువు కబ్జాకు గురైందని, చెరువును కాపాడాలని సర్పంచ్ బుడ్డ మల్లేశం సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారులు సంబంధిత ఏఈని వివరణ కోరగా, తనకు తెలియదని, ఈఈకి తెలుసని సమాధానం ఇవ్వడంతో రామాచారి తీవ్రంగా స్పందించారు. ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం 45 రోజులకోసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు.అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే ఇళ్లు మంజూరై నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి వెంటనే నిర్మాణాలు చేపట్టేలా చూడాలని హౌసింగ్ ఏఈకి సూచించారు. నిర్మాణాలు ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అదనంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ప్రభుత్వం అందించే రూ.5 లక్షలతో కలిపి మొత్తం సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అందోల్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామాల అభివృద్ధితో పాటు రహదారులను సుందరంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఈ సమావేశంలో సీడీపీఓ చంద్రకళ, ఏవో అనితారెడ్డి, ఏపీఓ యాదగిరి, ఐసీడీఎస్ సూపర్వైజర్ శైలజ, డాక్టర్ సంధ్యారాణి, ఎక్సైజ్ ఎస్ఐ సతీష్, ఎంఈఓ భీంసింగ్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, సర్పంచులు నారాయణ, అశోక్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాల్వ ద్వారా విడుదల



**నిజాంసాగర్, సెప్టెంబర్ 2, ప్రజాదర్బార్:**నిజాంసాగర్ ప్రాజెక్టు హెడ్ స్లూయిస్ జలవిద్యుత్ కేంద్రం గేట్లకు అనుసంధానంగా ఉన్న నీటిపారుదల శాఖ గేట్ల ద్వారా బుధవారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు వానకాలం సీజన్ కు గాను సాగునీటిని విడుదల చేసేందుకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,బాన్స్ వాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు గేట్ల వద్ద పూజలు నిర్వహించి గేట్లను ఎత్తి సాగు నీటిని ప్రధాన కాల్వ లోనికి విడుదల చేశారు.ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీదేవి,బాన్స్ వాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి,బాన్స్ వాడ ఎస్ ఈ దక్షిణామూర్తి,నిజాంసాగర్ ప్రాజెక్టు ఈ ఈ కిమ్య నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్,ఎఎంసి చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాపండరి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంగి రమేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ బోయిని హరిన్ కుమార్, సర్పంచ్ లు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు అందించాలి

**- యూరియా, డీఏపీ పంపిణీలో ఆన్లైన్ విధానం రద్దు చేయాలి: సీపీఎం డిమాండ్**



**ఏన్కూర్, సెప్టెంబర్ 2:(ప్రజాదర్బార్)**రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ తదితర ఎరువులను సకాలంలో, సరిపడా అందించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరువుల పంపిణీలో ప్రస్తుతం అమలవుతున్న ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు.బుధవారం ఏన్కూర్లోని సీపీఎం కార్యాలయంలో బానోత్ బాలాజీ అధ్యక్షతన సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భూక్య వీరభద్రం మాట్లాడుతూ, రైతులు పత్తి, మిర్చి, వరి తదితర పంటలను సాగు చేస్తున్నప్పటికీ వారికి అవసరమైన మేరకు యూరియా, డీఏపీ ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఎరువుల కోసం రైతులు సహకార సంఘాలు, పురుగుమందుల దుకాణాల వద్ద బారులు తీరుతున్నప్పటికీ, వారికి అవసరమైన స్థాయిలో యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సకాలంలో సరిపడా ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు .పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులకు కూడా యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులను సమీకరించి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రాగల తిరుమలరావు, ఏర్పుల రాములు, కాలసాని సాయి, ఇటికాల లెనిన్, బుచ్చాల వెంకటేశ్వర్లు, గంగరాజు, ఇంజం వేణు, అడపా శ్రీనివాసరావు, భూక్య లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు పాతర....

**- కాంగ్రెస్ పాలనలో కమిషన్ల జాతర**

**- వెయ్యి రోజుల పాలన పై బీఆర్ఎస్ సమరభేరి..**

**- చర్ల నుంచి భద్రాచలం వరకు భారీ బైక్ ర్యాలీ**





**చర్ల, సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్ )**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు విమ ర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బుధవారం చర్ల నుంచి భద్రాచలం వరకు సుమారు 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన సమరభేరి కార్యక్ర మంలో భాగంగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గులాబీ జెండాలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిం చారు. రైతు భరోసా,కల్యాణలక్ష్మి,తులం బంగా రం,ఆసరా పింఛన్లు, ఫీజు రీయింబర్స్మెంట్, యువతకు ఉద్యోగాలు తదితర హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మం లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శిరీష మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి




**నస్పూర్, సెప్టెంబర్ 02 (ప్రజాదర్బార్):** నస్పూర్ మండల కేంద్రంలో ఆదివాసి బిడ్డ ఊక శిరీషను హత్యాచారం చేసి హత్య చేసిన దుండగు లను కఠినంగా శిక్షించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏ అబ్బాయి అమ్మాయిల పట్ల అనుచితంగా వ్యవహారిస్తే కఠిన శిక్షలు అమలావుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. హత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కేసును నిష్పక్షపాతంగా, వేగంగా దర్యాప్తు చేయాలని అంతేకాకుండా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం, తగిన భరోసా కల్పించడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జుమ్మిడి గోపాల్, పూరెళ్ల నితీష్, వంశీ, పవన్, ప్రశాంత్, అలేఖ్య, హరిణి, శివాని తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సిర్పూర్ యు తహసిల్దార్ ప్రహ్లాద్ మృతి

**జైనూర్,సిర్పూర్ (యు) ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబర్ 2 :** సిర్పూర్ యు మండల తహసిల్దార్గా పని చేసిన రాథోడ్ ప్రహ్లాద్ (60) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు రెవెన్యూ ఉద్యోగుల ద్వారా తెలిసింది. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసియూలో ఉండి చికిత్సలు పొందారని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన తహసిల్దార్ స్వగ్రామం గుడిహత్నూర్ మండలం అని తెలిపారు. ఆయన మృతి పట్ల రెవెన్యూ ఉద్యోగులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తహహసిల్దార్ ప్రహ్లాద్ మృతి చెందడం బాధాకరమని జైనూర్ తహసిల్దార్ ఆడ బీర్షావ్, ఆర్ఐ మోహన్, రెవెన్యూ ఉద్యోగులు పేర్కొన్నారు.



# పరకాల అమరవీరుల స్థూపానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నివాళులు

**- పరకాలలో జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన..అమరుల త్యాగాలను మర్చిపోలేం**

**- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి:రామచంద్రరావు**

**పరకాల ప్రజాదర్బార్ సెప్టెంబర్ 02:**తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల జ్ఞాపకార్థం పరకాలలో ఏర్పాటు చేసిన అ మరవీరుల స్థూపం వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బుధవారం నివాళులర్పించారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ.. పరకాలలో 19 మంది అమాయకులను ఊచకోత కోసి చంపిన దారుణ ఘటన చరిత్రలో చెరిగిపోని మచ్చగా నిలిచిపోయిందన్నారు.మహిళలను బట్టలు లేకుండా బతుకమ్మ ఆడించిన ఘటన వంటి దారుణాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోలేదన్నారు.పరకాలలో జరిగిన ఘటన జలియన్‌వాలాబాగ్ తరహా దారుణమని ఆయన గుర్తుచేశారు.తెలంగాణ విమోచన కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని,వారి త్యాగాలకు గుర్తుగా ఈ అమరధామం నిలుస్తోందని పేర్కొన్నారు.అమరవీరుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలిసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.నిజాం నిరంకుశ పాలన,తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు.దేశ సమైక్యత,స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీకగా వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవంతో ఆలపించాలని పిలుపునిచ్చారు.భారతదేశంలో మనం భాగస్వాముల మయ్యామనే భావనకు వందేమాతరం గేయం ఒక ప్రతీకగా నిలిచిందన్నారు.వందేమాతరం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ



సిద్ధంగా లేకపోవడం సిగ్గుచేటని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. వందేమాతరం గేయంలోని ఆరు చరణాలను ప్రతి ఒక్కరూ ఆలపించాల్సిందేనని అన్నారు.తెలంగాణలో ఇంకా నిజాం పాలన తరహా పరిస్థితులు కొనసాగుతున్నాయని రామచంద్రరావు విమర్శించారు.కేసీఆర్,రేవంత్‌పై కాళీ ప్రసాద్‌రావు ఘాటు వ్యాఖ్యలుఈ సందర్భంగా విమోచన కమిటీ నాయకుడు కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ తెలంగాణ విమోచన అమరవీరులకు నివాళులర్పించేందుకు కేసీఆర్,రేవంత్‌రెడ్డిలకు కూడా ఇబ్బందిగా ఉందంటూ ఘాటు విమర్శలు చేశారు.అమరవీరుల త్యాగాలను గుర్తించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో విమోచన కమిటీ అధ్యక్షుడు నరసయ్య గౌడ్, ప్రేమేందర్‌రెడ్డి,కీర్తిరెడ్డి, కాళీ ప్రసాద్‌రావు, సిరంగి సంతోష్‌కుమార్,రాణి రుద్రమదేవి, సంతోష్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హెల్మెట్, నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

**- నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు: తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ**

**తల్లాడ, సెప్టెంబర్ 2 :( ప్రజాదర్బార్)**హెల్మెట్ ధరించకుండా, సరైన నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరిగే ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం తల్లాడ పట్టణంలో పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులను గుర్తించారు.చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడి తప్పించుకునేందుకు కొందరు నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను వినియోగించే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సరైన నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సరైన నంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చుకునేందుకు వాహనదారులకు అవకాశం కల్పించినట్లు ఎస్సై తెలిపారు.ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ, వాహనదారులు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాలకు స్పష్టంగా కనిపించే విధంగా సరైన నంబర్ ప్లేట్లు ఏర్పాటు



చేసుకోవాలని అన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు నిలపడం, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరారు."ట్రాఫిక్ నిబంధనలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు, వారి ప్రాణాలను కాపాడేందుకే" అని ఎస్సై వెంకటకృష్ణ పేర్కొన్నారు. పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనలు పాటించకుండా హెల్మెట్ లేకుండా, సరైన నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# నెలకు 150కి పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

**- ఈ ఏడాది ఇప్పటివరకు ?1.81 కోట్ల విలువైన 1,133 ఫోన్లు స్వాధీనం**

**కామారెడ్డి, సెప్టెంబర్ (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి):** మొబైల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జజు×= పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.మొబైల్ ఫోన్ల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీస్ శాఖ.. ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రతి నెల నగటున 150కి పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తోందన్నారు.ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 20 రోజుల్లోనే ?23 లక్షల విలువైన 139 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.81 కోట్ల విలువైన 1,133 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు గుర్తుచేశారు.జజు×= ద్వారా 5,414 ఫోన్ల గుర్తింపు జజు×= పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 5,414 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించగా, సుమారు ?8.66 కోట్ల విలువైన ఫోన్లను




బాధితులకు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఆయన అభినందించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే కాలయాపన చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం జజు×= పోర్టల్‌లో ఫోన్ ×వీజు× నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114)లిలిను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ స్థాపనా దివస్ వేడుకలు

**నస్పూర్, సెప్టెంబర్ 02 (ప్రజాదర్బార్):** నస్పూర్ లోని స్థానిక రిటైర్మెంట్ సింగరేణికాలనీ గణేష్ మండపంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేష్ మాట్లాడుతూ, 1964 ఆగస్టు 29న ముంబయి లోని సందీపని ఆశ్రమంలో స్వామి చిన్మయానంద అధ్యక్షతన స్థాపించిన పరిషత్ అనేక కార్యక్రమాల ద్వారా హిందూ సమాజంలోకి వెళ్ళిందని అన్నారు. అయోధ్య రామాలయ ఉద్యమంతో పాటు హిందూ సమాజాన్ని చైతన్య పరిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. హిందూ సమాజంలో అంటరానితనం, కుల, వర్గ, ప్రాంత, తారతమ్యాలకు అతీతంగా హిందువులను సామాజిక సమరసత దిశగా ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్థానిక పారిశుద్ధ కార్మికులను సన్మానించి పసుపు కుంకుమలు, వాయనం ఇచ్చారు. ఈకార్యక్రమంలో పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార,



నగర అధ్యక్షులు మొగిలయ్య, ఉపాధ్యక్షులు బద్రినారాయణ, నగర కార్యదర్శి ఇరుకుల్ల రాజేశం, మాతృశక్తి నగర సంయోజిక విజయలక్ష్మి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ స్కూల్ మరియు గేమ్స్ ఫెడరేషన్ సమావేశం..

**హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, సెప్టెంబర్ 2 (ప్రజా దర్బార్):** రోజున స్థానిక జమ్మికుంట లో మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మంథని హేమలత ఆధ్వర్యం లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం ను నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశం లో జమ్మికుంట లోని పాఠశాలల వ్యాయామవిద్య ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ప్రేమలత తెలిపారు.ఇట్టి సమావేశం లో వయస్సు 14 మరియు వయస్సు.17 బాల బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ ,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈనెల 9,వ తేదీ నా వయస్సు14 మరియు వయస్సు17 బాలికల విభాగం లో ఖోఖో, కబడ్డీ,వాలీబాల్ పోటీలు..10 పదవ తేదీన వయస్సు14 మరియు వయస్సు17 బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ ,మరియు వాలీబాల్ పోటీలు..11 తేదీన వయస్సు14 మరియు వయస్సు17 ఇయర్స్ బాలుర బాలికలకు అథ్లెటిక్స్ అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాలురు లో ఈనెల తొమ్మిది నుండి 11వ తేదీ వరకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ ఎంపిక పోటీలు జరుగుతాయనిఇట్టి పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు..వయస్సు/14 ..01/01/2013వయసు/17...01/01/2010వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు.మండల స్థాయిలో



ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు కరీంనగర్ జిల్లా లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడతారు. ఈ ఎంపిక ప్రక్రియ లో 8వ తేదీ లోపు పోటీల్లో పాల్గొనుటకు జమ్మికుంట లోని పాఠశాలను నమోదు చేసుకోవాల్సిందిగా , అదే రోజున డ్రా తీ యుటకు నిర్ణయించనైనది అనితెలిపారు.ఇట్టి సమావేశానికి జమ్మికుంట మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వి.శ్రీలత ,జి రేణుక ,జి శ్రీను మరియు హఫ్సా హాజరైనారు.పోటీలలో పాల్గొనే పాఠశాల లు సమాచారం కొరకు మరియు ఇతర వివరముల కొరకు జమ్మికుంట మండల కన్వీనర్ మీ.ప్రేమలత జూప్త.అశీ 8099690998 జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ స్కూల్ జమ్మికుంట నీ సంప్రదించాలని కోరారు..

# సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**- ఉన్నత విద్యతో ఉత్తమ లక్ష్యాలు**

**- మంత్రి సీతక్క**



**మంగపేట,సెప్టెంబర్ 2(ప్రజాదర్బార్):** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత చదువుల్లో కంప్యూటర్ల వినియోగంలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలన్నారు.కస్తూరిబా విద్యాలయాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉ




త్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, కన్నాయిగూడెం విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా గురించి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్న మంత్రి, భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, శ్రమదానంతో విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, కూరగాయలు, జామ, మామిడి మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి,జిసిడిఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు,పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటీపీలు ఎవరికీ చెప్పకండి: వేంసూరు ఎస్సై పల్లెల ప్రదీప్

**సత్తుపల్లి/వేంసూరు, సెప్టెంబర్ 02 ( ప్రజాదర్బార్) న్యూస్:**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచి తులకు వెల్లడించవద్దని వేంసూరు ఎస్సై పల్లెల ప్రదీప్ సూచించారు. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు పోలీస్ స్టేషన్ ఎదుట సైబర్ నేరాలపై ప్రజలకు వేంసూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పల్లెల ప్రదీప్ మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మి మోసపోవద్దన్నారు.బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, ఓటీపీ చెప్పాలని, ఖాతా వివరాలు ఇవ్వాలని కోరే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు.ఆన్‌లైన్‌లో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు, ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, తెలియని వ్యక్తులు పంపే సందేశాలు, దరఖాస్తులను



జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులకు కూడా జాగ్రత్తలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లూ కోట్ కానిస్టేబుల్ శ్రీను, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ దండేపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**దండేపల్లి,సెప్టెంబర్ 02(ప్రజా దర్బార్)** :దండేపల్లి మండలం మ్యాదరిపేటలోని భారతీ తీర్థ ఫంక్షన్ హాల్ లో తగరపు సత్యం మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జీ లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికీ చేరి సామాజిక న్యాయం జరగాలనే లక్ష్యంతో దండేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించే నూతన మండలాల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, కొత్తగా ఎన్నికైన నాయకత్వానికి నిర్దేశించి డ్రెస్ కోడ్‌తో సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.అనంతరం?నూతన మండల కమిటీని ప్రకటించారు?మండల అధ్యక్షుడుగా ఆవుల శ్రీనివాస్ మాదిగ,?అధికార ప్రతినిధిగా నాతరి రమేష్ మాదిగ,?ప్రధాన కార్యదర్శులుగా జిల్లపెల్లి వినయ్ మాదిగ, శతరాజి వినోద్ మాదిగ,?ఉపాధ్యక్షులుగా కుశనపెల్లి చిన్నయ్య మాదిగ, శాతరాజి తిరుపతి మాదిగలను ఎన్నుకున్నారు.?ఈ



సమావేశంలో ఎమ్మార్పీఎస్ మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళీకృష్ణ మాదిగ, మండలాల ఇన్చార్జ్‌లు మల్యాల శ్రీనివాస్ మాదిగ, కొల్లూరి రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు బచ్చల ఆంజన్న, లింగంపల్లి బాపు, ఆవుల గంగయ్య, కొంగల సుధాకర్, కొల్లూరి రవి కుమార్, మంతెన నవీన్, బచ్చలి సుభాష్, కొల్లూరి సతీష్, జిల్లపెల్లి భాను చందర్, అరెపల్లి రమేష్, సెర్ల మురళి, చాతరాజు కృష్ణ పాల్గొన్నారు.ఫోటో రైటప్ : నూతన కమిటీకి నియామక పత్రం అందిస్తున్న జిల్లా నాయకులు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా

**జన్నారం, సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్)**జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు నాయకులు, అభిమానులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్‌తో పాటు నాయకులు, అభిమానులు కొమురవెల్లి సుందుల్ స్వరాజ్, బండారి సంజీవ్, శేఖర్, సిద్దు, సుజిత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి నిల్వ కాదు.. నోట్ల నిల్వ...!

## - మేడిపల్లి చెరువులో కమర్షియల్ పార్కింగ్ దందా
## - ప్రభుత్వ భూమిపై ప్రైవేటు సంపాదన - చెరువు రక్షకులే భక్షకులా..? ఇరిగేషన్ అధికారులపై విమర్శల వెల్లువ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 2 (ప్రజాదర్బార్) :** చెరువులు ,కుంటలు,ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కళ్ళుమూసుకుంటే అక్రమార్కులు ఎలా చెలరేగుతారో మేడిపల్లిలోని ఓ చెరువు పరిస్థితి చూస్తే అర్థమవుతోంది. జాతీయ రహదారి పక్కనే ఉన్న మేడిపల్లి సర్వే నంబర్-28 చెరువు ప్రస్తుతం కబ్జాదారులకు ఆదాయ వనరుగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. చెరువు భూమిని ఆక్రమించి కమర్షియల్ పార్కింగ్ కేంద్రంగా మార్చి ప్రైవేటు బస్సులను నిలిపి నెలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

**రికార్డుల్లో చెరువు.. క్షేత్రస్థాయిలో కబ్జా...?**

ప్రభుత్వ రికార్డుల ప్రకారం మేడిపల్లి సర్వే నంబర్-28లోని చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధి 15 ఎకరాల 28 గుంటలు కాగా, కుంట పరిధి 30 గుంటలుగా నమోదై ఉంది. అయితే ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. చెరువు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోగా, పలు ప్రాంతాలు మట్టితో నింపి వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**మట్టి తరలింపు వెనుక అసలు మర్మం...?**

చెరువులోని ఒక భాగం నుంచి మట్టిని తవ్వి మరో వైపు పోస్తూ భూమిని సమతలీకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రక్రియ ద్వారా నీటి ప్రవాహ మార్గాలు మారిపోతుండగా, చెరువు సహజ స్వరూపం దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రమంగా చెరువు భూమిని ఆక్రమణలకు అనువుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పార్కింగ్ పేరుతో భారీ ఆదాయం...**

ఆక్రమిత ప్రాంతంలో ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సులు, భారీ వాహనాలు నిలిపి కమర్షియల్ పార్కింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల నెలకు సుమారు రూ.6 లక్షల వరకు ఆదాయం వస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు ఆదాయ వనరుగా మార్చడం వెనుక ఎవరి సహకారం ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇరిగేషన్ అధికారులపై ఆరోపణలు..

చెరువు పరిరక్షణ బాధ్యత కలిగిన ఇరిగేషన్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారులే మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. చెరువు భూమిలో జరుగుతున్న మార్పులు అధికారులకు తెలియకుండా జరిగే అవకాశం లేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**హైడ్రా స్పందించాలంటున్న బీజేపీ...**

మేడిపల్లి చెరువు ఆక్రమణలపై బీజేపీ నాయకుడు జమ్ముల ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నగర పరిసర ప్రాంతాల్లో చెరువుల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న హైడ్రా అధికారులు మేడిపల్లి చెరువు పరిస్థితిని కూడా పరిశీలించాలని కోరారు. సర్వే నంబర్-28లో తక్షణమే పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఎఫ్‌టీఎల్ హద్దులను ఖరారు చేయాలని, ఆక్రమణలను తొలగించి చెరువును రక్షించాలని డిమాండ్ చేశారు.

**పర్యావరణానికి ముప్పు...**

చెరువులు కేవలం నీటి వనరులే కాదు, భూగర్భ జలాల పరిరక్షణకు, వర్షపు నీటి నిల్వకు కీలక ఆధారాలు. ఇలాంటి చెరువులు ఆక్రమణలకు గురైతే భవిష్యత్తులో వరదలు, నీటి కొరత వంటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# ఎల్‌ఓసి అందజేత



**దండేపల్లి, సెప్టెంబర్ 02(ప్రజా దర్బార్) :** ?దండేపల్లి మండలంలోని కన్నేపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలిచింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బి. శ్రీచందన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ. 2 లక్షల 50 వేల ఎల్‌ఓసిని మంజూరు చేసింది.?ఈ ఎల్‌ఓసి పత్రాన్ని మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేం సాగర్ రావు బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, కన్నేపల్లి సర్పంచ్ చుంచు నగేష్, ఉప సర్పంచ్ ముత్తే శంకరయ్య, వార్డు సభ్యులు మహేష్, స్థానిక నాయకులు ఆకుల తిరుపతి పాల్గొన్నారు.ఫోటో రైటప్ : ఎల్‌ఓసి అందిస్తున్న ఎమ్మెల్యే.

## మహాదేవపూర్ ఎస్సై ని సన్మానించిన బేడ బుడగ జంగం మండల నాయకులు




**మహాదేవపూర్, ప్రజాదర్బార్, సెప్టెంబర్ 02,**

మహాదేవపూర్ ఎస్సైని సన్మానించిన బేడ బుడగ జంగం మహాదేవపూర్ మండల అధ్యక్షులు చెర్ల శంకర్ బుధవారం జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ ఎస్సై ఎం సాంబమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం కుల పెద్ద మనుషులు కల్లెం రాజు రేవెల్లి రాజయ్య రేవెల్లి రాములు బొమ్మల సాయిలు పురాణం లింగయ్య కల్లెం రమేష్ మరియు పలువురు ఉన్నారు.

# మరపు రాదు రాజన్న నీ మరణం.....!?

## - సంక్షేమ సారథి చనిపోయి నేటికీ 17 ఏళ్లు...
## - బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి వైయస్సార్...
## - రాజన్న స్మృతిలో ప్రజా దర్బార్ ప్రత్యేక కథనం....!

**హైదరాబాద్/ఉప్పల్,సెప్టెంబర్ 02 (ప్రజా దర్బార్):**జన నేత, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జులై 8, 1949 కడప జిల్లా పులివెందులలో రాజారెడ్డి, జయమ్మ దంపతులకు జన్మించారు. వైద్య విద్యను పూర్తిచేసే ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూనే 1978 లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ తీర్థం పుచ్చుకొని పులివెందుల నుండి ఎమ్మెల్యేగా గెలిచి గ్రామీణ అభివృద్ధి, విద్యా, ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. కడప లోక్ సభ స్థానం నుండి నాలుగు సార్లు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు.

**మహానేత వైయస్ ప్రస్థానం ...**

ది కాదు నేను ప్రజలకు చేయాల్సింది. చాలా ఉంది అంటూ మండుటెండలో 2003 సంవత్సరం వేసవిలో 1500 కిలోమీటర్ల చారిత్రాత్మక పాదయాత్ర తో రాజన్న ప్రస్థానం మొదలైంది. ఈ పాదయాత్రతో ఆయన ప్రజలకు మరింత చేరువై 2004లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో 294 అసెంబ్లీ స్థానాలకు గాను అప్పటి టిఆర్ఎస్, వామపక్షాలతో పొత్తు పెట్టుకుని 234 స్థానాలకు పోటీ చేసి 185 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొని విజయకేతనం ఎగురవేసిన వైయస్ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ. మొదటి మంత్రివర్గంలో నలుగురు మహిళలకు, రెండవ మంత్రివర్గంలో ఆరుగురు మహిళలకు మంత్రివర్గంలో చోటు ఇచ్చి ఆడపడుచులపై ఆయనకు ఉన్న మమకారాన్ని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొట్టమొదటగా రైతన్నలకు ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేసి రైతు విలువ ఏంటో తెలియజేసిన మహానీయుడు మన రాజన్న. ఉచిత విద్యుత్ తో పాటు రైతుల బకాయిలు రద్దె కాకుండా జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులను చేపట్టి రైతును రాజుగా చూడాలనుకున్న ఆయన ఆశయం గొప్పది. మహిళలకు సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో వైయస్సార్ స్థాపించిన డ్వాక్రా సంఘాలు మహిళలకు ఎంతో ధైర్యాన్ని అందించాయి. 2004 నుండి 2008 మధ్యకాలంలో 2,90,928 డ్వాక్రా సంఘాలను విస్తరించి మహిళలకు పావలాకే వడ్డీ కి ఇచ్చి మహిళా సాధికారతకు బీజం వేశారు.

పావలా వడ్డీ పథకం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని లక్షలాదిమంది మహిళలు స్వచ్ఛందంగా పొదుపు సంఘాలలో చేరారు. వైఎస్ హయాంలో ఏర్పడ్డ పావలా వడ్డీ పథకం విజయాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం దీనిని దేశవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించిన విషయం అందరికీ విధితమే.వైయస్ హయాంలో పురుడు పోసుకున్న మరోగొప్ప పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఈ పథకం ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 5 కోట్ల కంటే ఎక్కువ మంది ప్రజలు లబ్ధిదారులుగా నమోదయి ఉచిత వైద్య సేవలు పొందుతున్నారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పడ్డ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో ఎంతోమంది పేద వర్గాల ప్రజలకు ప్రాణదాతై వారి మదిలో నేటికీ మెదులుతున్నాడు అంటే ఆ పథకం గొప్పతనం ఆ మహానీయుడు గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. పేదోడికి కార్పొరేట్ విద్యను అందించి ఉన్నతంగా చూడాలి అనే ఉద్దేశంతో ప్రారంభించిన మరో పథకమే ఫీజు రియంబర్స్మెంట్. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ఈ పథకాన్ని ప్రారంభించిన రాజశేఖర రెడ్డి ఎంతోమంది విద్యార్థుల కలను సాకారం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. పేదోడికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతో ప్రారంభించిన మరో పథకం రెండు రూపాయలకే సన్నబియ్యం పథకం. వృద్ధులకు మీ పెద్ద కొడుకుగా నేనున్నాను అంటూ 200 రూపాయల ఆసరా పెన్షన్ అందించి వారికి మనోధైర్యాన్ని నింపాడు. వైయస్ హయాంలో ప్రారంభించబడిన మరో గొప్ప పథకం 108. అత్యవసర వైద్యం కోసం 108 అంబులెన్స్ సేవల ద్వారా ఎంతోమందికి సకాలంలో వైద్య సేవలు అందించి పునర్జన్మ నిచ్చి వారి మదిలో చెరగని స్థానాన్ని సుస్థిరం చేసుకున్న వైయస్ రాజశేఖర రెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే. అంతేకాకుండా మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో ఏర్పాటైన 104 గ్రామీణ సంచార వైద్యశాలలను ఏర్పాటు చేసి ఎంతోమందికి వైద్యం అందించారు.

ఇంత గొప్ప మహనీయుడు 2009 సెప్టెంబర్ 2న నల్లమల అడవిలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆకస్మికంగా మరణించి ఎంతోమంది ప్రజలకు తీరని లోటు చేశారు. హెలికాప్టర్ ప్రమాదానికి గురైందని తెలుసుకున్న ప్రజలు రాజన్న తిరిగి వస్తాడు అని ఆశపడ్డ ప్రజలకు జీర్ణించుకోలేని వార్త వినబడింది. ఆయన ఇక తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని.అయితేనేం ఆ మహనీయుడు భౌతికంగా దూరమైన ప్రజలకు అప్పటికీ ఇప్పటికీ దగ్గరనే ఉన్నాడు అనిపిస్తుంది. అందుకే ఆయన భౌతికంగా దూరమై 17 సంవత్సరాలు అయినప్పటికీ ఆ సంక్షేమ సారధిని నిత్యం తలుచుకుంటూ మరపురాదు రాజన్న ని మరణం అంటున్న ప్రజలు ఎందరో....!

## పంటల పరిశీలన.. రైతులకు సూచనలు

**తాండూర్, సెప్టెంబర్ 2(ప్రజాదర్బార్):** కిష్టంపేట, రేపల్లెవాడ గ్రామాల్లో కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తల బృందం క్షేత్ర సందర్శన చేపట్టి పత్తి, వరి పంటలను పరిశీలించింది. పంటల్లో కనిపిస్తున్న సమస్యలను గుర్తించి వాటి నివారణకు రైతులకు పలు సూచనలు అందించింది.పత్తి పంటలో కలుపు సమస్యను పరిశీలించిన శాస్త్రవేత్తలు, కలుపు నివారణకు ఎకరాకు క్విజాలోఫాప్ ఇథైల్, పైరిథియోబాక్ సోడియం మందులను 250 మి.లీ. చొప్పున వినియోగించాలని సూచించారు.వరి పొలాల్లో నేల సమస్యలను పరిశీలించిన బృందం.. పొలాల్లో నీటిని ఎక్కువకాలం నిల్ ఉంచకుండా అవసరాన్ని బట్టి బయటకు పంపించి, తిరిగి నీరు అందించే పద్ధతిని పాటించాలని సూచించింది. 19:19:19 లేదా మల్టీ-కే వంటి నీటిలో కరిగే ఎరువులను ఆకులపై పిచికారీ చేయాలని వివరించింది.భూసారం పెంపొందించేందుకు తదుపరి పంటకు ముందు పచ్చిరొట్ట పంటలు సాగుచేసి నేలలో కలియదున్నాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. మధు, డా. ఎన్. మహేష్, పి. సాధ్వి, మండల వ్యవసాయ అధికారి సుష్మ, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నిత్యవసర ధరలు తగ్గించాలని మాస్ లైన్ నిరసన

## - దిద్దుబాటు చర్యల్లో మోడీ సర్కార్ వైఫల్యం
## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్

**కారేపల్లి, ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2**నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎగబాకుతున్నాయని, వంట నూనెల ధరలు అంటకాగుతున్నాయని చక్కెర చేదెక్కిందని, బియ్యం, ఉప్పు, పప్పులతో పాటు కూరగాయల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. మరోవైపు డీజిల్, పెట్రోల్ రేట్లు రోజువారీగా పెరుగుతూనే ఉన్నాయని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మండల కేంద్రంలో ని బస్టాండ్ సెంటర్లో పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మాస్ లైన్ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటగ్యాస్ ధరలు సైతం ఏ నెలకు ఆ నెల పెరుగుతూనే ఉన్నాయి. ఈ ధరల మంటను నియంత్రించడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ ఘోరంగా విఫలమౌతున్నది. వారన్నారు. కేంద్రం సామాన్యుడిపై మితిమీరిన ఆర్థికభారాలు మోపుతున్నదని ఆర్థికరంగ నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారని ??కేంద్రం వైఫల్యంధరల నియంత్రణలో కేంద్రంలోని మోడీసర్కారు వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నది. సామాన్యుల వంటింటి ఆర్థిక కష్టాలను ఏమాత్రం నియంత్రించలేకపోతోంది. అయితే ఈ ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు ఎల్‌నినో సాకును ప్రధానంగాచూపుతున్నారు. పంటల దిగుబడి




తగ్గిందని ప్రచారం చేస్తున్నారు. దానివల్లే ధరలు.పెరుగుతున్నాయని, డీమార్ట్, రిలయన్స్ వంటి కార్పొరేట్ దిగ్గజ సంస్థలు లక్షల టన్నుల ధాన్యాలను గిడ్డంగుల్లో అక్రమంగా నిల్వ ఉంచి, బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. వాటిని విడిపించే కనీస ప్రయత్నం కేంద్రం వైపు నుంచి జరగట్లేదు. పైపెచ్చు దేశంలో నిత్యవసరవస్తువుల కొరతను సాకుగా చూపుతూ విదేశాల నుంచి ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతులు చేసుకొనేందుకు అవకాశాలు కల్పిస్తున్నది. అలా వచ్చిన సరుకు కూడా మళ్లీ కార్పొరేట్ల గోడౌన్లలోకే చేరుతున్నాయని అన్నారు. కారేపల్లి మండలంలో కోతులు పంటలను నష్టపరుస్తున్నాయని ఇళ్లలో సైతం దాడి చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు కోతుల నియంత్రణకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు సమయానికి పూర్తిచేసిన ఫైనల్ బిల్లు పడకుండా పెండింగ్ పెట్టి పేదలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని సూచించారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుగులో తేజ నాయక్,మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ , సహాయ కార్యదర్శి రాకేష్, అనుసూర్య, సత్తిరెడ్డి ,దోమల సీత, శ్రీను ,సక్రు, రావుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, గుమ్మడి ఎర్రయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి ..

## - ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్

**కారేపల్లి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 2**ఈనెల 8 9 తేదీలలో మంచిర్యాలలో జరుగు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభల విజయ వంతం చేయాలని ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు.అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ వాల్ పోస్టర్లను సింగరేణి మండలం లోని పేరుపల్లి గ్రామంలో బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికీ నూటికి డెబ్బై శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని దేశానికి మూడు పూటల అన్నం పెట్టే అన్నదాతల పరిస్థితి నేటి కేంద్ర రాష్ట్ర రైతు ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను ఎత్తివేయాలని ఎం ఎస్ పి గిట్టుబాటు ధర చట్టం అమలు చేయాలని విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని పండించిన పంటలకు సీటు ప్లస్ 50 ప్రకారం అమలు చేయాలని ఢిల్లీ సరిహద్దులలో లక్షలాది మంది రైతులతో పోరాటాలు నిర్వహించి 750 మంది అమరులైన ఫలితంగా రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని మోడీ ప్రభుత్వం లిఖిత పూర్వంగా రైతంగ ఉద్యమానికి వ్రాసి ఇచ్చి తిరిగి వాటిని దొడ్డిదారిన ప్రవేశపెట్టి రైతులను మోసం చేసి వారి ఆత్మహత్యలకు కారణమయ్యిందని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రైతాంగ చట్టాలైన 2006 అటవీ హక్కుల చట్టం పీసా వన్ అఫ్ సెవెంటీ లాంటి చట్టాలను 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళిపేరుతో సాధించిన చట్టాలను రద్దు చేయ పూనుకున్నదని దేశంలో ఉన్న భూములను అడవులను అటవీ సంపదను ఆదివాసులను వెళ్లగొట్టి భూములను అందులో ఉన్న వందలాది రకాల ఖనిజ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు బహుళ జాతి కంపెనీలకు ఆదాని అంబానీలకు కట్టబెట్ట చూస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతాంగం ఐక్యం కావాలని ఈ రెండు రోజులు జరిగే మహాసభలలో రైతాంగం పరిస్థితి చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకు వెళుతుందని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




ఏఐకేఎంఎస్ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అలెం చంద్రయ్య ,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి ,సుగుణ ,కోటమ్మ ,మంగమ్మ, నిరోషా, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ సన్మానం

**దండేపల్లి,సెప్టెంబర్ 02(ప్రజా దర్బార్) :** నెల్కి వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముత్యాల శ్రీనివాస్‌ను బుధవారం రెబ్బనపల్లి సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్, ఉప సర్పంచ్ ఊరటి వినోద్ కుమార్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొట్టే సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేశ్, యువ నాయకుడు ఎంబడీ సురేష్ పాల్గొన్నారు.



Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com